# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
7-3-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 355

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## అయోధ్యలో అమితాబ్ భూమి కొనుగోలు

**రూ.35 కోట్లతో 2.67 ఎకరాల భూమి సేకరణ**

**అయోధ్య,(క్రైమ్ మిర్రర్):** ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రముఖ ఆధ్యాత్మిక నగరం అయోధ్యలో బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ భారీ పెట్టుబడి పెట్టారు.

2లో

## ఛత్తీస్‌ఘడ్‌లో ప్రైవేట్ బస్సు బోల్తా

**ఐదుగురు ప్రయాణికుల మృతి**

**రాయ్‌పూర్,(క్రైమ్ మిర్రర్):** ఛత్తీస్‌గఢ్ లోని జాష్‌పూర్ జిల్లాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. మరికొన్ని గంటల్లో తమ గమ్య స్థానం చేరుకుంటామనే లోపు మృత్యు ఒడిలోకి చేరుకున్నారు. ఒక ప్రైవేట్ బస్సు బోల్తా పడటంతో ఐదుగురు మృతి చెందగా, 20 మంది గాయపడ్డారని పోలీసులు తెలిపారు.



## ఎనుమాముల మార్కెట్లో మిర్చి రాసులు

**భారీగా తరలి వచ్చిన బస్తాలు**

**వరంగల్,(క్రైమ్ మిర్రర్):** వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు భారీగా మిర్చి రావడంతో మార్కెట్ ఎరుపెక్కింది.

2లో



## ప్రజలను ఏమార్చే పాలన

- రెండేళ్లుగా అదే చేస్తున్నారు
- మరోమారు ప్రజలను మోసం చేసే యత్నం
- గతంలో ఇచ్చిన దరఖాస్తులకే దిక్కులేదు
- 99 రోజుల ప్రజాపాలనపై మండిపడ్డ హరీష్ రావు

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** గతంలో రెండుసార్లు నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజల నుంచి తీసుకున్న లక్షలాది దరఖాస్తులు పరిష్కారం

- మిగతా 2వ పేజీలో

# దాడులు.. ఉద్ధృతం

## టెహ్రాన్‌పై యుద్ధవిమానాలతో విరుచుకుపడ్డ ఇజ్రాయెల్



**లెబనాన్‌పైనా బాంబుల వర్షం**

పశ్చిమాసియాలో కల్లోల తీవ్రత ఏ మాత్రమూ తగ్గడం లేదు. ఏడో రోజైన శుక్రవారం కూడా ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా భారీ స్థాయిలో దాడులు కొనసాగించాయి. నతాంజ్, ఇస్ఫహాన్ అణు కేంద్రాలను ప్రధానంగా లక్ష్యం చేసుకున్నాయి. ఇరాన్‌వ్యాప్తంగా క్షిపణులు, బాంబుల వర్షం కురిసింది. దాడుల తీవ్రతను ఇకపై మరింత పెంచుతామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు ఘాటు హెచ్చరికలు చేశారు.

- ఇరాన్ డ్రోన్ వాహకనౌకను ధ్వంసం చేసిన అమెరికా
- ప్రతీకార దాడులను ముమ్మరం చేసిన టెహ్రాన్
- కువైట్, ఖతార్, సౌదీ, బహ్రెయిన్‌లపైకి క్షిపణులు, డ్రోన్ల ప్రయోగం
- సంధి ప్రసక్తే లేదు.. ఇరాన్ బేషరతుగా లొంగిపోవాలి: ట్రంప్
- మొదలయ్యిందే ఇప్పుడు యుద్ధం నుంచి వెనక్కి తగ్గబోం
- అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెథ్ స్పష్టం
- అమెరికా ఆస్తులపైనే మా దాడులు
- అరబ్ దేశాల్లో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు
- ఇరాన్ విదేశాంగ సహాయ మంత్రి సయ్యద్ ఖతీబ్జాదే
- ఇజ్రాయిల్‌పై తీవ్రమైన ఇరాన్ ప్రతిదాడులు
- డిమోనా అణు కేంద్రంపై దాడికి ఇరాన్ గురి
- పశ్చిమాసియా యుద్ధంలో బాలలు బలి
- 200 మంది వరకు చనిపోయినట్లు యూనిసెఫ్ ప్రకటన

**వాషింగ్టన్,(క్రైమ్ మిర్రర్):** పశ్చిమాసియాలో కల్లోల తీవ్రత ఏ మాత్రమూ తగ్గడం లేదు. ఏడో రోజైన శుక్రవారం కూడా ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా భారీ స్థాయిలో దాడులు కొనసాగించాయి. నతాంజ్, ఇస్ఫహాన్ అణు కేంద్రాలను ప్రధానంగా లక్ష్యం చేసుకున్నాయి. ఇరాన్‌వ్యాప్తంగా క్షిపణులు, బాంబుల వర్షం కురిసింది. దాడుల తీవ్రతను ఇకపై మరింత పెంచుతామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు ఘాటు హెచ్చరికలు చేశారు. ఆ దేశంతో ఎలాంటి ఒప్పందాలూ, చర్చలూ ఉండబోవని స్పష్టం చేశారు. "బేషరతుగా లొంగిపోవాలి. వారి ముందున్న మార్గం అదొక్కటే"అంటూ కుండబద్దలు కొట్టారు. ఇరాన్ మాత్రం ఏ మాత్రమూ వెనక్కు తగ్గే ప్రసక్తే లేదని పేర్కొంది.

- మిగతా 2వ పేజీలో

# సివిల్స్ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాల టాప్





- ర్యాంకర్‌గా శ్రీజశ్వంత్‌చంద్ర..55వ ర్యాంకు సాధించిన పెద్దపల్లికి చెందిన సృజన
- జోధ్‌పూర్ ఎంబీబీఎస్ వైద్యుడు అనూజ్ అగ్నిహోత్రికి ఫస్ట్ ర్యాంక్
- చెన్నైకి చెందిన రాజేశ్వరి సువేకు రెండో ర్యాంక్..
- ఢిల్లీవాసి ఆకాన్ష్ ధుల్‌కు మూడో ర్యాంక్
- సివిల్స్--2025 తుది ఫలితాలు విడుదల చేసిన యూపీఎస్సీ

హైదరాబాద్: సివిల్స్--2025 ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు సత్తా చాటారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి ఏపీలోని కాకినాడకు చెందిన జీను శ్రీజశ్వంత్‌చంద్ర ఆలిండియా 23వ ర్యాంక్ సాధించగా తెలంగాణలోని పెద్దపల్లికి చెందిన గూడెల్లి సృజన 55వ ర్యాంకు సాధించారు. తెలంగాణకు చెందిన 20 మందికి వెయ్యిలోపు ర్యాంకులు లభించాయి. ఈ మేరకు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) శుక్రవారం తుది ఫలితాలను విడుదల చేసింది.

2లో



## ప్రజల మద్దతుతో పాలన సాగిస్తున్నాం

### మీ అందరి మద్దతుతనే గెలిచాం

### మాటలు, మూటలతో గెలిచి రాలేదు

### మా వద్ద ఎలాంటి అక్రమ సంపాదనా లేదు

### వర్గీకరణ కోసం చేసిన పోరాటానికి మద్దుతగా నిలిచా

### మాదిగ ఎంప్లాయిస్ సమన్వయ కమిటీ సమావేశంలో రేవంత్ రెడ్డి

చిత్తశుద్ధితో ప్రజాసమస్యలు పరిష్కరిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. శుక్రవారం హైదరాబాద్ శిల్పకళావేదికలో మాదిగ ఎంప్లాయిస్ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరయ్యారు.

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పుడున్నది మీరంతా కోరుకున్న ప్రభుత్వమని తెలిపారు. ఇది మీరంతా కష్టపడి తెచ్చుకున్న ప్రభుత్వమని పేర్కొన్నారు. ఎన్నికల్లో మీరంతా తమకు అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. మార్పు కోసమే ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని వివరించారు. తమది పేదల పక్షపాత ప్రభుత్వమని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. గత పాలకులు ఎన్నో అక్రమాలు చేశారని సీఎం రేవంత్ విమర్శించారు. గత ఎన్నికల్లో తాము మాటలు, మూటలతో గెలవలేదని కుండబద్దలు కొట్టారు. కేవలం ప్రజల మద్దతుతోనే తాము అధికారంలోకి వచ్చామని చెప్పారు.

2లో

## 13 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా బ్యాన్

- సోషల్ మీడియాతో పిల్లలు నష్టపోవడానికి వీల్లేదు
- అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటాం
- 25 నూతన పాలసీలతో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం
- 3 లక్షల మందికి ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశం
- పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం
- స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలతో స్వర్ణాంధ్ర విజన్
- లడ్డూ కల్తీ జరిగినా ఇంకా క్షమాపణలు చెప్పరా
- అసెంబ్లీలో ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చలో సిఎం బాబు

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో 13 ఏళ్లలోపు వారికి సామాజిక మాధ్యమాలను బ్యాన్ చేసే అంశంపై చర్చిస్తున్నామని ఏపీ శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

2లో



## అసంపూర్తిగా అంబర్‌పేట ఫ్లై ఓవర్ సర్వీస్ రోడ్డు

**వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోండి**

**సిఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ**




# దాడులు.. ఉధృతం



(మొదటి పేజీ తరువాయి)

ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధం నుంచి వెనక్కి తగ్గేదే లేదని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెథ్ స్పష్టం చేశారు. అమెరికా సైనిక శక్తిని ఇరాన్ తక్కువ అంచనా వేస్తోందన్నారు. ఈ యుద్ధంలో అమెరికా నిలబడలేదని ఇరాన్ అనుకుంటోందని, తాము అసలు పోరాటాన్ని ఇప్పుడే మొదలుపెట్టామని ఆయన పేర్కొన్నారు. ఇక గల్ఫ్ ప్రాంత సముద్ర జలాల్లో అమెరికా నౌకా దళాలు వెనక్కి జరుగుతున్నాయనే ప్రచారాన్ని యూఎస్ సెంట్రల్ కమాండ్ ఖండించింది. యావత్ ఇరాన్ నేవీని సముద్రంలో ముంచేసే వరకు తమ మిషన్ ఆగదని తేల్చి చెప్పింది. గత 72 గంటల్లో ఇరాన్‌లోని దాదాపు 200 లక్ష్యాలపై అమెరికా బాంబర్ ఫోర్స్ వైమానిక దాడులు చేసిందని సెంట్‌కామ్ వెల్లడించింది. బి-2 స్పిరిట్ బాంబర్ విమానాల నుంచి కేవలం ఒక గంట వ్యవధిలోనే 2వేల పౌండ్ల బరువున్న డజన్ల కొద్దీ పెనెట్రేటర్ బాంబులను బాలిస్టిక్ మిస్సైల్ లాంచ్ ప్యాడ్లపై వేశామని పేర్కొంది. అమెరికా సంకల్పం ఎంత బలమైందో ఇరాన్ అర్థం చేసుకోలేకపోతోందని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెథ్ అన్నారు. ఇరాన్‌పై తమ సైనిక చర్యను బలంగా కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. వాషింగ్టన్‌లో విలేకరుల సమావేశం వేదికగా పీట్ హెగ్సెథ్ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికాను ఇరాన్ నేతలు, ఐఆర్‌జీసీ తక్కువ అంచనా వేస్తున్నాయని ఆయన చెప్పారు. తమ సంకల్పానికి కట్టుబడి ఉంటామని, ఇరాన్‌పై పోరాటాన్ని కొనసాగిస్తామని వెల్లడించారు. పూర్తి శక్తితో అమెరికా ఇప్పుడే దాడులను మొదలుపెట్టిందన్నారు. ఒకవేళ అవసరమైతే దీర్ఘకాలం పాటు ఈ యుద్ధాన్ని చేసేందుకూ అమెరికా సన్నద్ధమై ఉందని పేర్కొన్నారు. ఇరాన్ దాడుల నేపథ్యంలో అరబ్ దేశాల నుంచి అమెరికాకు శరణార్థులు క్యూ కట్టే ఛాన్స్ ఉందనే ప్రచారం జరుగుతోంది. అయితే అరబ్ శరణార్థులకు అమెరికాలో ఆశ్రయాన్ని కల్పించే ఎలాంటి ప్రణాళికలూ ప్రస్తుతానికి తమకు లేవని అమెరికా రక్షణ మంత్రి తేల్చి చెప్పారు.

ఇజ్రాయిల్ దాడులకు ప్రతిదాడులను ముమ్మరం చేసిన ఇరాన్ ఇజ్రాయెల్ అణు రియాక్టర్‌పై గురిపెట్టిందన్న వార్తలు వస్తున్నాయి. ఇజ్రాయిల్ అణు కేంద్రాన్ని ధ్వంసం చేస్తామని ప్రకటించింది. ఇజ్రాయెల్ తన అత్యాధునిక ఆయుధ వ్యవస్థలను డిమోనాకు రక్షణగా మోహరించింది. ప్రపంచంలోనే అత్యంత దుర్భేద్యమైన ప్రదేశంగా మార్చేసింది. ఇక్కడ యారో-2, 3, డేవిడ్ స్లింగ్ వంటి క్షిపణి రక్షణ వ్యవస్థలు ఉన్నాయి. ఇటీవల తన అత్యాధునిక ఐరన్ బీమ్‌ను కూడా ఇక్కడికే తరలించినట్లు కథనాలు వెలువడ్డాయి. అంతేకాదు.. భూగర్భంలో కొన్ని అంతస్తుల కింద తన అణు కార్యక్రమాన్ని ఇజ్రాయెల్ సురక్షితంగా ఉంచినట్లు తెలుస్తోంది. డిమోనాపై దాడి చేయడానికి ఇరాన్ అమ్ములపొదిలో డ్రోన్లు, క్షిపణులు వంటి చాలారకాల ఆయుధాలు ఉన్నాయి. రియాక్టర్ నుంచి ఇరాన్ 1200-1500 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇంత దూరం ప్రయాణించేందుకు టెహ్రాన్ అమ్ముల పొదిలో షహిన్ 136 డ్రోన్లు భారీ సంఖ్యలో ఉన్నాయి. ఇది దాదాపు 50 కిలోల పేలుడు పదార్థాలను మోసుకెళ్లగలదు. ఇక క్షిపణుల విషయానికి వస్తే సాహబ్-3, ఖైబర్‌షేకన్, ఎమాద్, ఖుర్రంషహర్, ఘద్ర, సెజ్జిల్, సుమర్ వంటి క్షిపణులున్నాయి.

## అయోధ్యలో అమితాబ్ భూమి కొనుగోలు

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ హౌస్ ఆఫ్ అభినందన్ లోధా నుంచి రూ.35 కోట్లతో 2.67 ఎకరాల విస్తీర్ణం కలిగిన స్థలాన్ని కొనుగోలు చేశారు. సంబంధిత లావాదేవీని శుక్రవారం పూర్తి చేసినట్లు లోధా సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. అయోధ్యలో అమితాబ్ ఇప్పటికే పలు పెట్టుబడులు పెట్టారు. ఒక్క లోధా ప్రాజెక్ట్‌ల్లో మూడు చోట్ల, మొత్తంగా అయోధ్యలో నాలుగు చోట్ల పెట్టుబడులు పెట్టారు. అయోధ్య రామ మందిరానికి దగ్గర్లో లోధా సంస్థ అభివృద్ధి చేసిన సరయు ప్రాజెక్ట్‌లో 2024 జనవరిలో అమితాబ్ తొలుత స్థలం కొనుగోలు చేశారు. ఈ ప్రాజెక్ట్‌కు దగ్గర్లోనే తాజాగా మరో స్థలాన్ని అమితాబ్ తాజాగా కొన్నారు. ఇది కాకుండా 10,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఒక ప్లాట్‌ను లోధా నుంచి గతంలో కొనుగోలు చేశారు. అమితాబ్ బచ్చన్ పెట్టుబడుల వెనుక దీర్ఘకాలిక వ్యూహం, అయోధ్యపై ఉన్న ఆయకున్న విశ్వాసాన్ని తెలియజేస్తున్నాయని లోధా గ్రూప్ ఛైర్మన్ అభినందన్ లోధా పేర్కొంది. దేశంలో అతిపెద్ద ల్యాండ్ డెవలపర్‌గా ఉన్న హౌస్ ఆఫ్ లోధా.. ఇప్పటికే పలు నగరాల్లో సేవలందిస్తోంది. దేశవ్యాప్తంగా 48 నగరాలకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## ప్రజలను ఏమార్చే పాలన

కాక ఇంకా చెత్తబుట్టల్లోనే మగ్గుతున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ దరఖాస్తులకు దిక్కు లేదు కానీ, మళ్లీ ఇప్పుడు పది వారాల పాటు పది రకాల నాటకాలతో ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధం కావడం సిగ్గు చేటని అన్నారు. రెండున్నరేండ్లలో అసలు ఏం చేసారని ప్రచారం నిర్వహిస్తున్నారు. రేవంత్ రెడ్డి గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించి మీ పైఫల్యాలు ప్రచారం చెప్పుకుంటారా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికపై హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. యాక్షన్ ప్లాన్ పేరిట పాలనా వైఫల్యం నుంచి దృష్టి మరల్చేందుకు డైవర్షన్ ప్లాన్ డ్రామాకు తెర తీశారని ధ్వజమెత్తారు. ప్రచార కోసమేనని, ప్రజలకు ఒరిగేదేమి లేదని అన్నారు. 800 రోజుల పాలనలో చేసిందేం లేక, 99 రోజు ప్రణాళిక పేరిట రేవంత్ రెడ్డి మరో డ్రామాకు తెరతీసిండని ఆరోపించారు.రెండున్నరేండ్ల పాలన తర్వాత ప్రగతి ప్రణాళికలు గుర్తుకు వచ్చాయా?అంటూ నిలదీశారు.అమలుకు నోచుకోని ఆరు గ్యారెంటీలు, పాలన వైఫల్యాలు, కోట్లు కొల్లగొట్టేందుకు చేసిన స్కాంలు, ప్రజల ఛీత్కారాల నుంచి దృష్టి మరల్చేందుకు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మరో డైవర్షన్ ఎ÷-లాన్ అని విమర్శించారు. కోతల సమయం వచ్చినా ఈ సీజన్ ఇప్పటి వరకు రైతు భరోసా దిక్కు లేదు.గత సీజన్ పంట బోనస్ ఇవ్వక చేతులెత్తేసారు. చివరకు యూరియా కూడా సరఫరా చేయలేక రైతులను నడిరోడ్డు మీదకు ఈడ్చారు.నమ్మించి గొంతు కోసిన ఈ మోసాల గురించి రైతులకు వివరిస్తారా? చెప్పాలని డిమాండ్ చేశారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు అని ఊదరగొట్టి, అధికారంలోకి వచ్చాక యువతను మోసం చేశారు. జాబ్ క్యాలెండర్ జాబ్ లెస్ క్యాలెండర్ చేశారు. నోటిఫికేషన్లు ఇవ్వకుండా మూసీ బ్యూటిఫికేషన్ పేరిట లూటీకి తెగబడ్డారు. రాజీవ్ యువ వికాసం పేరిట తీసుకున్న దరఖాస్తులు దిక్కు లేకుండా పోయాయని హరీష్‌రావు విమర్శించారు. యువతకు నైపుణ్య శిక్షణ కార్యక్రమం అంటూ కొత్త పాట పాడుతున్నారని దుయ్యబట్టారు .అందని గ్యారెంటీల కోసం ఎదురుచూస్తున్న లక్షల మంది బాధితుల సంగతేంటో చెప్పాలని,సోలార్ విద్యుత్, పర్యావరణం, డ్రగ్స్ అడ్డుకట్ట లాంటివన్నీ పత్రికల్లో పబ్లిసిటీ ఇచ్చుకునేందుకు పెట్టుకున్న పేర్లు తప్ప, ఇందులో ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఆరోపించారు.పాలన గాలికి వదిలి పబ్లిసిటీ పేరిట చేస్తున్న మీ గారడీలను ప్రజలు గమనిస్తున్నారని, దుర్మార్గ పాలనను నిలదీసేందుకు గ్రామ గ్రామాన ప్రజలు సిద్దంగా ఉన్నారని హెచ్చరించారు

## అసంపూర్తిగా అంబర్‌పేట ఫ్లై ఓవర్ సర్వీస్ రోడ్డు

హైదరాబాద్,మార్చి6(ఆర్ఎన్ఎ): అంబర్‌పేట ఫ్లై ఓవర్ కింద ఉన్న సర్వీస్ రోడ్డు నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి శుక్రవారం లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. తెలంగాణ ఆర్థికాభివృద్ధికి ఎంతో కీలకమైన జాతీయ రహదారుల నిర్మాణం విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న రూ. 1.85 లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టుల కేటాయింపులు కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ అభివృద్ధి మీద ఉన్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమని పేర్కొన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు తెలంగాణలో 2,800 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. మరో 2,500 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడించారు. తద్వారా తెలంగాణలో నూతనంగా ఏర్పాటైన జిల్లాలతో కలిపి మొత్తం 33 జిల్లాలు కూడా తక్కువ సమయంలోనే జాతీయ రహదారులతో అనుసంధానించామని.. ఇది చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని, ప్రయాణ సమయాన్ని తగ్గించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ రూ.265 కోట్ల వ్యయంతో ఔఊ163 (గతంలో ఔఊ-202) మీద నగరంలోని అంబర్‌పేట క్రాస్ రోడ్డు వద్ద 1.5 కిలోమీటర్ల పొడవైన 4 వరుసల్ల÷÷-ల ఓవర్‌ను నిర్మించిందని గుర్తుచేశారు. 5 మే, 2025 నాడు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఈ ఫ్లై ఓవర్‌ను ఘనంగా ప్రారంభించారని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తనతోపాటుగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా పాల్గొన్నారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో ప్రైవేట్ బస్సు బోల్తా

(మొదటి పేజీ తరువాయి)


సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, రెస్క్యూ టీమ్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను దగ్గరలోని ఆస్పత్రులకు తరలించారు. తప్కరా పోలీస్ స్టేషన్ పరిధిలోని గోడాంబ గ్రామ సమీపంలో బస్సు అదుపు తప్పి బోల్తా పడటంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. జార్ఖండ్‌లోని కుర్దేగ్ నుంచి ఛత్తీస్‌గఢ్‌లోని కుంకురి పట్టణం వైపు వెళ్తున్న బస్సు ప్రమాదానికి గురి కావడంతో బస్సులో ఐదుగురు మృతి చెందారని జాష్‌పూర్ సీనియర్ పోలీసు సూపరింటెండెంట్ లాల్ ఉమేద్ సింగ్ తెలిపారు. ప్రమాద సమయంలో బస్సులో 24 మంది ప్రయాణికులు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ప్రజల మద్దతుతో పాలన సాగిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

తమ వద్ద ఎలాంటి అక్రమ సంపాదన లేదన్నారు. వర్గీకరణ కోసం మాదిగ జాతి ఎంతో పోరాడిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ గుర్తు చేశారు. ఈ పోరాటంలో కొందరు ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 20 ఏళ్ల నుంచీ వర్గీకరణ సమస్య ఉందన్నారు. మీ న్యాయమైన హక్కు కోసం మొదటి నుంచీ మద్దతుగా ఉన్నానని తెలిపారు. వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి సైతం పంపామని వివరించారు. మిత్రుడి కోసం కొన ఊపిరి వరకు కర్ణుడు నిలబడ్డాడని చెప్పారు. కర్ణుడి మాదిరిగా మిత్రధర్మానికి కట్టుబడి మాదిగల వెంట నిలబడ్డామని సీఎం రేవంత్ పేర్కొన్నారు. వర్గీకరణ అంశంలో మాదిగల వైపు న్యాయం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా మీవైపే నిలబడ్డామని ఆయన స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత.. వర్గీకరణ కోసం ప్రకటన చేసిన తొలి రాష్ట్రం తెలంగాణనేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తమ ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లు ప్రభుత్వ ఉద్యోగులేనని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాతే అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చామన్నారు. ప్రగతి ప్రణాళికలో జాగ్రత్తగా వ్యవహరించాలని ఉద్యోగులకు సీఎం రేవంత్ హితవు పలికారు. తెలంగాణలో ఆర్థిక సమస్యలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వం వద్ద పంచడానికి భూములు లేవన్నారు.ప్రభుత్వ ఆర్థిక వెసులుబాటు అంతంత మాత్రంగానే ఉందని తెలంగాణ సీఎం తెలిపారు. మాదిగలకు మెరుగైన విద్య అందించాలన్నదే తమ ఆలోచన అని పేర్కొన్నారు. ప్రక్షాళన చేసేందుకే విద్యాశాఖను తన వద్ద పెట్టుకున్నానని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బర్రెలు, గొర్రెలు, చేపలు ఇచ్చిందని గుర్తు చేశారు. ఇవన్నీ మనకు తెలియవా?.. వీళ్లు కొత్తగా ఇచ్చిందేంటి? అంటూ బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ మండిపడ్డారు. మనం బర్రెలు, గొర్రెలు కాచుకోవాలా?.. వాళ్ల పిల్లలు రాజ్యం ఏలుతారా? అంటూ ఆ పార్టీ నేతలను సీఎం రేవంత్ సూటిగా ప్రశ్నించారు.

## 13 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా బ్యాన్



సోషల్ మీడియా వల్ల పిల్లలు నష్టపోవడానికి వీల్లేదన్నారు. సామాజిక మాధ్యమాల్లో విచ్చలవిడితనంపై ఐటీ శాఖ మంత్రి లోకేశ్ ఓ సిఫార్సు కూడా చేశారని సీఎం తెలిపారు. ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం ప్రసంగించారు. సోషల్ మీడియా వల్ల పిల్లలు నష్టపోవద్దనే సంకల్పానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్నారు. స్వప్రయోజనాల కోసం సాంకేతికతను ఉపయోగించుకుంటే అద్భుతాలు సృష్టించవచ్చని , దానికి బానిసై చెడుకు ఉపయోగిస్తే నాశనమవుతారని అన్నారు. 13 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా బ్యాన్ చేస్తే బాగుంటుందని సూచన వచ్చిందని, వారికి సోషల్ మీడియా అందుబాటులో లేకుండా చేసే కార్యక్రమానికి 90 రోజుల్లో శ్రీకారం చుడతామని, 13-16 ఏళ్ల లోపు వారికి ఏం చేయాలన్నదానిపై అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో 25 నూతన పాలసీలు తీసుకురావటం ద్వారా రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని తెలిపారు. వీటితో 23 లక్షల మందికి ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశం ఉంటుందన్నారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని సీఎం తెలిపారు.రాష్ట్రంలో అభివృద్ధికి అవరోధంగా ఉన్న నాలా చట్టాన్ని పూర్తిగా రద్దు చేసి అవినీతిని కట్టడి చేశామని సీఎం చెప్పారు. జన్ విశ్వాస్ ద్వారా పాత చట్టాలను మారుస్తున్నామని.. దీనికి సంబంధించి బిల్లుకు కూడా శాసనసభ ఆమోదం తెలిపిందని సీఎం తెలిపారు. గత పాలకులు ఐదేళ్లలో 884 కి.మీ సీసీ రోడ్లు, 234 కిలోమీటర్ల బీటీ రోడ్లు వేశారని ముఖ్యమంత్రి వివరించారు. 4,998 కిలోమీటర్ల సీసీ రోడ్లను కేవలం 20 నెలల్లో పూర్తి చేయించేలా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకున్నారన్నారు.

## సివిల్స్ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాల టాప్

(మొదటి పేజీ తరువాయి)

దేశవ్యాప్తంగా ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్‌తోపాటు కేంద్ర ప్రభుత్వ సర్వీసుల్లో 1,087 పోస్టులు ఖాళీగా ఉండగా తుది ఫలితాల్లో 659 మంది పురుషులను, 299 మంది మహిళలను కలిపి మొత్తంగా 958 మందిని సివిల్స్ విజేతలుగా యూపీఎస్సీ ప్రకటించింది. టాప్ 25 ర్యాంకులు సాధించిన వారిలో 14 మంది పురుషులు ఉండగా 11 మంది మహిళలు ఉన్నారు. మొత్తం అర్హుల్లో 317 మంది జనరల్ కేటగిరీ వారుకాగా 306 మంది ఓబీసీలు, 158 మంది ఎస్సీలు, 73 మంది ఎస్టీలు, ఉన్నారు. అలాగే ఆర్థికంగా వెనుకబడిన (ఈడబ్ల్యూఎస్) విభాగం నుంచి 104 మంది ఈ జాబితాలో స్థానం సంపాదించారు. అలాగే ఐఏఎస్‌కు 180 మంది, ఐపీఎస్‌కు 150 మంది, ఐఎఫ్ఎస్‌కు 55 మంది, కేంద్ర సర్వీసుల (గ్రూప్--ఏ)కు 507 మంది, గ్రూప్--బీ సర్వీసులకు 195 మంది ఎంపికైనట్లు యూపీఎస్సీ ప్రకటించింది. సివిల్స్ ప్రిలిమ్స్‌ను 5,76,793 మంది రాయగా 14,161 మంది మెయిన్స్‌కు ఎంపికయ్యారు. వారిలో 2,736 మంది మాత్రమే ఇంటర్వ్యూ దశకు చేరుకున్నారు.

**గతేడాదికన్నా సంఖ్య తగ్గింది**

సివిల్స్--2025 ఫలితాల్లో ఏపీ, తెలంగాణ అభ్యర్థుల సంఖ్య గతేడాదితో పోలిస్తే కొద్దిగా తగ్గింది. గతేడాది రాష్ట్రాల స్థాయిలో నిర్వహించిన గ్రూప్--1 పరీక్షలకు సన్నద్ధత వల్ల అభ్యర్థులు సివిల్స్‌పై ఎక్కువ దృష్టి సారించలేకపోయారు. విజేతల్లో ఎ క్కువ శాతం మంది ఇప్పటికే ఉద్యోగాల్లో ఉన్న వారు, సివిల్స్ రీ--అటెంప్ట్ చేసిన వారే ఉన్నారు. తొలిసారి పరీక్ష రాసిన వారి సంఖ్య తక్కువగానే ఉంది.

## ఎనుమాముల మార్కెట్లో మిర్చి రాసులు

(మొదటి పేజీ తరువాయి)

వరుసగా రెండ్రోజుల నుంచి సుమారు 35 నుంచి 40వేల బస్తాల మిర్చి అమ్మకానికి వచ్చింది. ఈ సీజన్‌లో ఇదే అధికం. దీంతో యార్డులో ఎటు చూసినా మిర్చి బస్తాలే దర్శన మిచ్చాయి. మిర్చి ధరలు గత సంవత్సరంతో పోలిస్తే మెరుగ్గా ఉండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా, మార్కెట్‌లో మంచి నాణ్యత ఉన్న మిర్చికి గరిష్టంగా పలికిన ధరలు ఇలా ఉన్నాయి... తేజ రకం మిర్చి క్వింటాకు రూ.18,800, వండర్‌హాట్ రూ. 35వేలు, యూఎస్.341 రూ.21వేలు, దీపిక రూ. 30వేలు, ఎల్లోమిర్చి రూ.20 వేలు, సింగిల్‌పట్టి రూ.40వేలు, దేశీ మిర్చి రూ.40వేలు, తాలు క్వింటాకు రూ. 12వేలు పలికింది. ఇటీవల చపాట మిర్చి ధరలు బాగా పెరిగాయి. నాలుగు సంవత్సరాల తరువాత దేశీ మిర్చి ధరలు పుంజుకుంటున్నాయి. 2021-22లో మిర్చి ధరలు, ముఖ్యంగా దేశీ మిర్చి ధర క్వింటాకు లక్ష రూపాయల వరకు పలికింది. ఆ తరువాత గడిచిన నాలుగేళ్లుగా రూ.30వేల నుంచి రూ.40వేలు.. తేజ, వండర్‌హాట్, యూఎస్ 341 లాంటి రకాలకు రూ.12వేల నుంచి రూ.16వేలు పలికాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందారు. అనేక మంది రైతులు మిర్చి బస్తాలను కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసుకున్నారు.ప్రస్తుత సీజన్‌లో కొంత కాలంగా ధరలు పెరుగుతూ వస్తున్నాయి. జియోట్యాగింగ్ కలిగిన దేశీ మిర్చికి విదేశాలలో మంచి డిమాండ్ ఉండడంతో ఎగుమతులు చేసేందుకు వ్యాపారులు ఆసక్తి చూపుతున్నారు. కాగా, వరంగల్ వ్యవసాయ మార్కెట్లో శుక్రవారం మిర్చి ధరలు గరిష్టంగా ఉన్నాయి. గత నెల మొదటి వారంలో మిర్చి సీజన్ ప్రారంభం కాగా, తొలుత క్వింటాకు రూ.16,300 నుంచి రూ.16,800 వరకే సగటు ధరలు ఉన్నాయి. మార్కెట్‌కు వరుస సెలవుల అనంతరం ఈనెల 18న సగటు ధర రూ.17,011ఉండగా క్రమంగా పెరుగుతూ తాజాగా రూ.18,489కి చేరింది. ఖమ్మం, వరంగల్ మార్కెట్ల రాబడులు, కోల్డ్ స్టోరేజీల్లో ఉన్న నిల్వలు, ఇతర దేశాల ఎగుమతుల అంశాలన్నీ ఇక్కడి మిర్చి ధరలను ప్రభావితం చేస్తున్నట్లు వ్యాపారులు విశ్లేషిస్తున్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 7-3-2026







# ఎంజీఐటీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**గండిపేట(క్రైం మిర్రర్):** మహాత్మా గాంధీ ఇన్స్టిట్యూట్ ఇఫ్ టెక్నాలజీలోని మహిళా అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.సుధాకరెడి,?డ డాక్టర్ జి.చంద్రమోహన్‌రెడ్డిలు హజరైయ్యారు. మాట్లాడుతూ అమ్మాయిలు అబ్బాయిలతో సమానం మాత్రమే కాదు అంతకంటే మిన్న అని అన్నారు. మహిళా అభివృద్ధి కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ జి.మాధవి మహిళా విభాగం నిర్వహించిన వివిధ కార్యక్రమాల నివేధికను సమర్పించారు. ఎన్ఎస్ఎస్ సహకారంతో మహిళా ఫ్యాకల్టీ, సిబ్బంది, విద్యార్థినుల కోసం ప్రత్యేక ఆరోగ్య శిభిరాలు, వారి సాధికారితకు తోడ్పడే అనేక కార్యక్రమాలను నిర్వహించనునట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమాలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడానికి, సానుకూల వాతావరణాన్ని సృష్టించడానికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చీఫ సైంటిస్ట్? డాక్టర్ టి.జ్యోతిర్మయి మాట్లాడుతూ మహిళల శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వాలని, సరైన నిద్ర, విశ్రాంతి శరీరానికి ఎంతో అవసరం అని క్కిచెప్పారు. పట్టుదల, నిబద్ధత, కష్టపడే తత్వం వంటి వ్యవస్థాపక లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఆర్గానిక్ ఫుడ్, కోల్డ్? ప్రెస్ట్? ఆయిల్స్? వంటి వ్యాపార పదాలకు ఆకర్షితులు కాకుండా మన స్థానిక, కాలాగుణంగా దొరికే ఆహారాన్ని తీసుకోవాలని విద్యార్థులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అరుణారఘు, డాక్టర్ శేషులత విశ్వనాథ్, ఎస్.పద్మ, డాక్టర్ సి.జయశ్రీ, డి.సంధ్యశ్రీ, జి.శాంతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక విద్యార్థుల్లో కనీస సామర్థ్యాల సాధనపై దృష్టి పెట్టాలి : డీఈఓ రమేష్ కుమార్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (నాగర్ కర్నూల్):** ప్రాథమిక స్థాయిలో విద్యార్థులు తరగతి, సబ్జెక్టు వారీగా కనీస సామర్థ్యాల సాధన నుంచి తరగతి స్థాయి సామర్థ్యాలను సాధించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ అన్నారు. ప్రాథమిక స్థాయి విద్యార్థులు తరగతి, సబ్జెక్టు వారీగా కనీస సామర్థ్యాలను సాధించి, తరగతి స్థాయి సామర్థ్యాలను అందుకునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రాథమిక స్థాయి విద్యార్థుల విద్యా సామర్థ్యాలను అంచనా వేసేందుకు జాతీయ స్థాయిలో ఈ నెలలో నిర్వహించే ఎఫ్ఎల్ఎస్ (Foundational Literacy and Numeracy Survey) పరీక్షలకు విద్యార్థులను సమర్థంగా సిద్ధం చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. శుక్రవారం తిమ్మాజీపేట, బిజినపల్లి మండలాల పరిధిలోని చేగుంట, ఎంఆర్సీ ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలను అకాడమిక్ మానిటరింగ్ అధికారి కిరణ్ కుమార్‌తో



కలిసి డీఈఓ రమేష్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలలో బోధన విధానం, విద్యార్థుల హాజరు, బోధనా సామగ్రి వినియోగం తదితర అంశాలను పరిశీలించారు. అలాగే ప్రాథమిక స్థాయి విద్యార్థుల చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలను పరిశీలించి ఉపాధ్యాయులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రీ ఫైనల్ పరీక్షల జవాబు పత్రాలను కూడా పరిశీలించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను విశ్లేషించి, పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు అనుసరించాల్సిన పద్ధతులపై విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

మార్చి 14వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకుని ప్రతి విద్యార్థిని పూర్తి స్థాయిలో సన్నద్ధం చేయాలని సబ్జెక్టు ఉపాధ్యాయులకు డీఈఓ సూచించారు. పరీక్షల్లో జిల్లా స్థాయిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక దృష్టి సారించాలని, సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులకు అదనపు శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపర్చేందుకు ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.

# ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన మొగుదాల పావని రమేష్ గౌడ్

**చౌటుప్పల్,మార్చి 06, క్రైమ్ మిర్రర్:** అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ 14వ వార్డులో బత్తుల నరసింహ సుశీల ల కుమార్తె బత్తుల ప్రశాంతి నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లును చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ పాల్గొని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రతీ పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ ఉడుగు జ్యోతి రమేష్ గౌడ్, 16వ వార్డు కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాస్ గౌడ్, షాది ఖానా చైర్మన్ ఎండి కరీం, ఏఎంసి డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్, ఆవుల యేసు, ఎండి ఎజాస్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో...కల్వకుర్తిలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహావిష్కరణ




**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి** కల్వకుర్తి పట్టణంలో మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 100వ సేవా కార్యక్రమంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహావిష్కరణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దేశభక్తి స్ఫూర్తిని ప్రజల్లో పెంపొందించేందుకు.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను తరతరాలకు గుర్తు చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు మిత్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుడుముల చంద్రకాంత్ రెడ్డి, ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీకాంత్ తెలిపారు. కార్యక్రమానికి కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, మాజీ సర్పంచ్ శ్రీ ఆనంద్ కుమార్, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన త్యాగాలు యువతకు ఎప్పటికీ ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు. సమాజంలో దేశభక్తి భావాన్ని పెంపొందించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని తెలిపారు. మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు కుకుడాల శ్రీకాంత్ నేత మాట్లాడుతూ.. సంస్థ ప్రారంభమె నప్పటి నుండి సమాజ సేవే లక్ష్యంగా తీసుకొని ఇప్పటివరకు 100 సేవా కార్యక్రమాలు విజయవం తంగా నిర్వహించామని తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్య, ఆరోగ్యం, సామాజిక సేవ వంటి రంగాల్లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, పట్టణంలోని వివిధ కాలనీల ప్రజలు, యువత, నేతాజీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# రాజ్యసభ అభ్యర్థిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు

### పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి,మార్చి 06 (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని శుక్రవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. పార్టీ అధిష్టానం రాజ్యసభకు అవకాశం కల్పించటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ముఖ్యమంత్రికి కాంగ్రెస్ పార్టీ నాయకులకు వారధిగా ఉండి, ప్రతి కార్యకర్త సమస్యలను తెలుసుకుంటు సామాన్య కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీని బలోపేతం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రముఖ పాత్ర పోషించి, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేసి సీఎం రేవంత్ రెడ్డికి వెన్నంటే ఉండి, అహర్నిశలు కష్టపడ్డా సరైన వ్యక్తికి గుర్తింపు వచ్చిందని హర్షం వ్యక్తం చేసారు. ప్రభుత్వ సలహాదారుగా సేవలందించిన వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ అభ్యర్థిగా ఎన్నిక కావడం అభినందనీయం అన్నారు.






# తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాజుల వీరయ్య మరణం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాజుల వీరయ్య ఆరోగ్యం బాగాలేక మరణించడం జరిగింది.ఆయన తెలుగుదేశం పార్టీ స్థాపించిన నందమూరి తారక రామారావు కాలంలో ఆయన తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది.పార్టీలో చురుగ్గా పనిచేసిన వ్యక్తి ఇతడు 2006 లో సిపిఐ సిపిఎం పార్టీ బలపరిచిన తెలుగుదేశం పార్టీ నుండి గ్రామ సర్పంచిగా పోటీ చేశారు.అతడు కొన్ని ఓట్లతో ఓడిపోవడం జరిగింది.ప్రైవేటు వ్యాపారం చేసుకుంటూ ఉండేవారు.ఆరోగ్యం బాగాలేక కొన్ని రోజులు నుండి ఆరోగ్యం సహకరించక తుది శ్వాస విడిచారు. ఆయన అందరితో మాట్లాడుకుంటూ అందరి,మనోభావాలను తెలుసుకుంటూ కలిసిమెలిసి ఉన్న వ్యక్తి శుక్రవారం మరణించడం బాధాకరమని అభిమానులు బంధువులు బాధపడుతున్నారు. కళాకారుల బృందంతో డప్పుల మోతతో అంతిమయాత్ర ఊరు జనాలతో బంధువులతో వందలాదిమంది అంతిమయాత్ర కొనసాగించారు.


# వేం నరేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన బోయపల్లి రాఘవేందర్ రెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రధాన సలహాదారులుగా పనిచేసిన వేం నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ వేసిన సందర్భంగా ఏఐసీసీ విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి అతని నివాసంలో కలిసి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్న నాయకునికి దక్కిన సరైన గుర్తింపు అని, రాజ్యసభలో తెలంగాణ గొంతుకగా మరిన్ని విజయాలు సాధించాలంటూ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి తెలిపారు.

# ప్రగతి నగర్ వన్ లో "ఫ్రైడే డ్రై డే" కార్యక్రమం

### దోమల నివారణపై డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి అవగాహన






**కూకట్ పల్లి,మార్చి 06 (క్రైమ్ మిర్రర్):** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్, ఆల్విన్ కాలనీ పలు పరిధిలో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి ఆదేశాల మేరకు శుక్రవారం ఎంటమాలజీ టీం దోమల నివారణ కార్యక్రమంలో భాగంగా ఫ్రైడే డ్రై డే కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ పాల్గొనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ ఫ్రైడే డ్రై డే అనగా ప్రతి శు క్రవారం మన ఇంటి పరిసరాలలో ఉన్న నీటి నిల్వలను పూర్తిగా తొలగించి మరియు టెర్రస్ పైన ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులపై మూతలు ఉండేలాగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్ మాట్లాడుతూ నీటి నిల్వలను తొలగించడం ద్వారా దోమలను లార్వాదశలోనే నివారించి దోమల ద్వారా వ్యాప్తి చెందే డెంగ్యూ మరియు మలేరియా వంటి వ్యాధులను అరికట్టి మన ఆరోగ్యాన్ని కాపాడుకునే విధంగా సూచనలు కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మాచర్ల విష్ణు, ప్రధాన కార్యదర్శి రఘు గౌడ్, చీఫ్ అడ్వైజర్ శ్రీ రాముల వెంకటేష్, కోశాధికారి శంకర్ రావు, సిబ్బంది ఎస్ హెచ్ జి సిబ్బంది, వాణి, అనిత,కాలనీ ప్రెసిడెంట్ విష్ణు, జనరల్ సెక్రెటరీ రఘు గౌడ్, క్యాషియర్ ఎస్ శంకర్రావు, చీఫ్ అండ్ వైజర్ శ్రీరాములు వెంకటేష్.వాణి, అనిత కమిటీ మెంబర్స్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాల పరిధిలోని R& B రహదారులకు మహర్దశ

**49 కిలో మీటర్ల సింగిల్ రహదారులకు డబుల్ రోడ్ల ఏర్పాటుకు సర్కార్ గ్రీన్ సిగ్నల్**

**రూ 130 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు**

**ఫలించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల కృషి**

**ఆ రహదారుల పై చెరగని కెప్టెన్ ముద్ర**



**కోదాడ మార్చి 06( క్రైమ్ మిర్రర్)**

హుజుర్ నగర్ , కోదాడ నియోజక వర్గాల రహదారులకు మహర్దశ పట్టింది. సింగిల్ రహాదారులుగా ఉన్న 49 కిలో మీటర్ల రహదారిని డబుల్ రోడ్లుగా చేసేందుకు సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర నీటిపారుదల ఁ పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు పట్టుబట్టి సింగిల్ లైన్ రోడ్లను ను డబుల్ లైన్ రోడ్లు గా మార్చేందుకు చేసిన కృషి ఫలించింది. ఇందుకు గాను పాలనా పరమైన అనుమతులతో పాటు ప్రభుత్వం ఏక కాలంలో మేజర్ డిస్ట్రిక్ రోడ్ ప్లాన్ (MDR) కింద 130 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.వివరాలలోకి వెలితే హుజూర్ నగర్ నియోజకవర్గం పరిధిలో రూ.62 కోట్లతో 26.50 ఖవీ ల పొడవున డబల్ రోడ్డు మంజూరు పనులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తద్వారా ఈ నియోజకవర్గంలో 15 గ్రామాలకు ప్రయాణ సౌకర్యం సులువుగా మారనుంది.అదేవిధంగా కోదాడ నియోజకవర్గ పరిధిలో రూ.68 కోట్లతో 22.60 ఖవీ ల పొడవున డబల్ రోడ్డు ఏర్పాటుకు పాలనాపరమైన అనుమతులు లభించాయి. తద్వారా నియోజకవర్గంలోని 9 గ్రామాలకు రాక పోకలు సులువు కానున్నాయి.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న హుజురనగర్, కోదాడ నియోజకవర్గాల పరిధి లోని సుమారు 49.10 ఖవీల మేర సింగిల్ లైన్ రోడ్డును డబల్ లైన్ రోడ్డుగా మార్చేందుకు మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్ ప్లాన్ (వీణ=) నిధుల ద్వారా రూ.130 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం నుండి మార్చి 5 న ఉత్తర్వులు జారీ చేసింది.హుజూర్ నగర్ నియోజకవర్గంలో రూ.32 కోట్లతో చింతలపాలెం నుండి కిస్టాపురం వరకు 9.20 ఖవీ ల మేర సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ రోడ్డు నిర్మాణం చేయనున్నారు.దీనితో చింతలపాలెం, శోభనాద్రిగూడెం, అడ్లూరు, తమ్మారం, కొత్తూరు, కిస్టాపురం గ్రామ ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. అదేవిధంగా రామలక్ష్మిపురం నుండి హుజూర్ నగర్ బైపాస్ రోడ్డు వరకు 3.80 ఖవీ ల మేర సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ రోడ్డు నిర్మాణం చేయనున్నారు. దీనితో రామలక్ష్మిపురం, యర్రారం , హుజూర్ నగర్ ప్రజలకు లబ్ధి చేకూరుతుంది.రూ.30 కోట్లతో అమరవరం నుండి కొత్త తండ వరకు 5.50 ఖవీ ల మేర సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ రోడ్డు నిర్మాణం చేయనున్నారు. దీనితో అమరవరం, అంజలిపురం తండ, కొత్తతండ ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. గుడుగుంట్ల పాలెం నుండి ఎల్లాపురం వరకు 8.00 ఖవీ ల మేర సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ రోడ్డు నిర్మాణం చేయనున్నారు. దీనితో గుడుగుంట్ల పాలెం, ముసిఒడ్డు సింగారం, ఎల్లాపురం గ్రామాల ప్రజలకు లబ్ధి చేకూరుతుంది.కోదాడ నియోజకవర్గం పరిధిలో రూ.30 కోట్లతో కోదాడ నుండి అనంతగిరి వరకు 6.60 ఖవీల మేర ఏడు మీటర్ల నుండి పది మీటర్ల మేర వెడల్పుతో రోడ్డు నిర్మాణం చేయనున్నారు. దీనితో కోదాడ, ఖానాపురం, అనంతగిరి గ్రామాల ప్రజలకు లబ్ధి చేకూరుతుంది.రూ.24 కోట్లతో చీఎ9 నుండి నేలమర్రి వరకు 10.00 ఖవీల మేర సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ రోడ్డు నిర్మాణం చేయనున్నారు. దీనితో తాడ్వాయి తండ, తాడ్వాయి, వెంకట్రాంపురం, నేలమర్రి గ్రామాల ప్రజలకు లబ్ధి చేకూరుతుంది.అదే విదంగా రూ.14 కోట్లతో కాపుగల్లు నుండి దోరకుంట వరకు 6.00 ఖవీల మేర సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ రోడ్డు నిర్మాణం చేయనున్నారు. దీనితో కాపుగల్లు, దోరకుంట ప్రజలకు లబ్ధి చేకూరుతుంది.ఇదే విషయమై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబందిత అధికారులతో మాట్లాడుతూ తక్షణమే టెండర్లు పిలిచి యుద్ద ప్రాతిపదికన పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు.

## హోల్‌సేల్ అమ్మకాలతో చిన్న వ్యాపారులకు దెబ్బ

**కొనుగోలు ధరకే కూరగాయల విక్రయం**

**ఆదాయం పడిపోవడంతో ఆవేదనలో చిరు వ్యాపారులు**



**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మార్చి 6:** మిర్యాలగూడ పట్టణంలోని నేతాజీ కూరగాయల మార్కెట్‌లో హోల్‌సేల్ వ్యాపారుల చర్యలతో చిన్న కూరగాయల వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్కెట్‌పై సుమారు 600 మంది చిరు వ్యాపారులు ఆధారపడి జీవనోపాధి పొందుతుండగా, వారి కుటుంబ సభ్యులు కలిపి దాదాపు 2,500 మందికి పైగా ఈ వృత్తిపైనే ఆధారపడి ఉన్నారని తెలిపారు.హోల్‌సేల్ మార్కెట్‌లో కూరగాయలు కొనుగోలు చేసి పట్టణంలోని చిన్న దుకాణాలు, రోడ్డు పక్కన విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నామని వారు చెప్పారు. అయితే ఇటీవల మార్కెట్‌లోని కేవలం 12 మంది హోల్‌సేల్ వ్యాపారులు సంఘటితంగా రాత్రి వేళ ప్రత్యేకంగా మార్కెట్ నిర్వహిస్తూ కూరగాయలను విక్రయిస్తున్నారని తెలిపారు.హోల్‌సేల్ వ్యాపారులు కొనుగోలు చేసిన ధరకే లేదా అంతకంటే తక్కువకు రాత్రి వేళ కూరగాయలు విక్రయించడం వల్ల మరుసటి రోజు ఉదయం మార్కెట్‌కు వచ్చే వినియోగదారుల సంఖ్య దాదాపు 70 శాతం తగ్గిపోయిందని చెప్పారు. దీంతో తమ రోజువారీ ఆదాయం తీవ్రంగా పడిపోయిందని చిన్న వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు.ఉదయం కొనుగోలు చేసిన కూరగాయలు అమ్ముడుపోక మిగిలిపోవడంతో అవి పాడైపోతున్నాయని, దీనివల్ల రోజుకు సగటున రూ.2,000 నుంచి రూ.3,000 వరకు నష్టపోతున్నామని తెలిపారు. గత రెండు నెలలుగా ఇదే పరిస్థితి కొనసాగుతుండడంతో చాలా మంది వ్యాపారులు అప్పులపాలయ్యారని వాపోయారు.కేవలం 12 మంది వ్యాపారుల స్వలాభం కోసం 600 మంది చిన్న వ్యాపారుల కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వారు పేర్కొన్నారు. అందువల్ల రాత్రి వేళ నిర్వహిస్తున్న హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌పై వెంటనే నిషేధం విధించాలని కోరారు.హోల్‌సేల్ వ్యాపారం ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు మాత్రమే నిర్వహించేలా అధికారులు ఆంక్షలు విధించాలని, రాత్రి సమయంలో కూరగాయల వ్యాపారానికి అనుమతి ఇవ్వకూడదని చిన్న వ్యాపారులు డిమాండ్ చేశారు.



## చిన్నారులకు అన్న ప్రసాన కార్యక్రమం

మునుగోడు క్రైమ్ మిర్రర్: మునుగోడు మండలములోని చీకటిమామిడి గ్రామంలో అంగన్వాడీ 2 లో అన్న ప్రసాన ,శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు.వార్డు సభ్యులు చింతల లోకేష్ పాల్గొని చిన్నారులకు అన్న ప్రసాన నిర్వహించారు.అంగన్వాడి కేంద్రాల్లో నాణ్యమయిన భోజనం అందించాలన్నారు...అంగన్వాడి టీచర్ జీడిమడ్ల శోభ ,విఓ మేకల సునీత, రామసహాయం లలిత, అధ్యక్షురాలు జీడిమడ్ల అశ్విని,ఎరుకొండ శ్రీరాములు పాల్గొన్నారు..

## తిరుమలలో బర్త్‌డే సెలబ్రేషన్స్

**దివ్వెల మాధురి,తనూజలపై చర్యకు టిటిడి ఆదేశం**

తిరుమల: తిరుమలలో నిబంధనలకు విరుద్ధంగా పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్న దివ్వెల మాధురి, బిగ్ బాస్ ఫేమ్ తనూజ పుట్టస్వామిలపై చర్యలకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమైంది. ఈ వ్యవహారంపై విజిలెన్స్ పోలీసులకు టీటీడీ ఫిర్యాదు చేసింది. తిరుమలలో ఈ తరహా వేడుకలు పూర్తిగా నిషేధమని టీటీడీ ఈ సందర్భంగా పేర్కొంది. ఈ పుట్టిన రోజు వేడుకలను చిత్రీకరించి.. వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంపై అభ్యంతరం తెలిపింది. టీటీడీ ఇచ్చిన ఫిర్యాదుపై విజిలెన్స్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. తిరుమలకు కేక్ తీసుకు వచ్చి.. కట్ చేయడం నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని విజిలెన్స్‌కు ఇచ్చిన ఫిర్యాదులో టీటీడీ స్పష్టం చేసింది. గతంలోనూ తిరుమలలో దివ్వెల మాధురి, దువ్వాడ శ్రీనివాస్ రీల్స్ చేశారు. దీనిపై విజిలెన్స్ పోలీసులకు టీటీడీ ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. తిరుమలలో నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామంటూ ఆ సమయంలో టీటీడీ హెచ్చరించింది. ఆ తర్వాత పలువురు ఈ నిబంధనలు ఉల్లంఘిస్తే.. వారిపై టీటీడీ చర్యలు కూడా తీసుకున్న విషయం విదితమే. ఇటీవల యూట్యూబర్ గీతూ రాయల్ సైతం తిరుమలలో రీల్స్ చేశారు. దీనిపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా దివ్వెల మాధురి, తనూజ పుట్టస్వామి జన్మదిన వేడుకలపైనా భక్తులు మండిపడుతున్నారు.

## గల్ఫ్‌కు వెళ్లే 12 విమానాలు రద్దు

హైదరాబాద్: పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో విమానాల రద్దు కొనసాగుతోంది. శంషాబాద్ నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన 12 విమానాలు రద్దయ్యాయి. అదే సమయంలో గల్ఫ్ దేశాల నుంచి శంషాబాద్‌కు రావాల్సిన మరో 12 విమానాలు కూడా రద్దయ్యాయి. ఖతార్, యూఏఈ, కువైట్, బహ్రెయిన్, సౌదీ అరేబియా నుంచి రావాల్సిన, వెళ్లాల్సిన విమానాలు రద్దు అయినట్లు అధికారులు తెలిపారు.

## మూడు వారాల్లో క్యాతన్ పల్లి ఎన్నిక

**ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం**



హైదరాబాద్: క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక మూడు వారాల్లో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. క్యాతనపల్లి మున్సిపాలిటీ వివాదంపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు పై విధంగా ఆదేశించింది. మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లిలో పలు రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక అర్ధంతరంగా నిలిచిపోయింది. ఇక బీఆర్ఎస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆయనకు కోర్టు రిమాండ్ విధించింది. బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించగా.. ఇటీవల బెయిల్ మంజూరు అయింది. అనంతరం ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. ఆ తర్వాత కేతనపల్లిలోని తన నివాసంలో బాల్క సుమన్ విలేకర్లతో మాట్లాడుతూ.. స్థానిక ఎంపీ వంశీ కృష్ణ, ఎమ్మెల్యే వివేక్‌పై తీవ్ర ఆరోపణలు గుప్పించారు. తనను జైల్లో తీవ్ర ఇబ్బందులకు గురి చేశారంటూ పోలీసులపై ఆయన మండిపడ్డారు. ఫిబ్రవరి 11వ తేదీన తెలంగాణలోని 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు పోలింగ్ నిర్వహించారు. ఫిబ్రవరి 14వ తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. అనంతరం మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు మేయర్లు, డిప్యూటీ మేయర్లు, చైర్మన్లు, వైస్ చైర్మన్ పదవుల ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అలాగే క్యాతనపల్లిలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక వేళ.. ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దీంతో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఆగిపోయింది. దీనిపై బీఆర్ఎస్ పార్టీ నేతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు పై విధంగా ఆదేశాలు జారీ చేసింది.



# మంగపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల పనులపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- నాణ్యతతో వేగంగా పనులు పూర్తి చేయాలి : కలెక్టర్ ప్రావీణ్య
- అర్హులైన పేదలకు ఇళ్ల మంజూరుపై అధికారులకు ఆదేశాలు
- వేసవిలో తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి
- కాసాల గ్రామంలో ఎరువుల దుకాణం తనిఖీ చేసిన కలెక్టర్
- రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలని సూచన




హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 06: శుక్రవారం హత్నూర మండలం, మంగపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఇళ్ల నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా వేగంగా పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్య లను తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మండలంలోని ప్రతి గ్రామంలో పూరి ఇళ్లలో నివసిస్తున్న అర్హులైన పేద కుటుంబాలను గుర్తించి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపించాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో మంజూరైన ఇండ్ల సంఖ్య, నిర్మాణ దశలు, లబ్ధిదారుల ఖాతాల్లో నిధుల జమ వంటి అంశాలపై పై ఎంపీడీఓ, హౌసింగ్ ఏఈలతో సమీక్ష నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ఇండ్లకు ఫోటో కాప్చరింగ్ వెంటనే పంపాలని ఆదేశించారు. అలాగే స్లాబ్ పనులు పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లకు ఏప్రిల్ 20 నుండి 26 తేదీ వరకు నిర్వహించే సంక్షేమ మహోత్సవాల సందర్భంగా గృహప్రవేశ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. లబ్ధిదారులు తమ స్వంత ఇళ్లలో నివసించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. నిర్మాణంలో వున్న ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మండల పరిషత్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో నీటి వనరులను పరిశీలించి అవసరమైన చోట్ల బోర్ల మరమ్మతులు చేయడం, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా కల్పించడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా ముందస్తుగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. అనంతరం హత్నూర మండలం కాసాల గ్రామంలోని డీసీఎంఎస్ ఎఫ్ఎస్‌సీ ఫర్టిలైజర్స్ దుకాణాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు అందుబాటులో ఉన్న విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల నిల్వలను పరిశీలించారు. విక్రయాలకు సంబంధించిన రికార్డులు, బిల్లుబుక్స్, స్టాక్ బోర్డు వివరాలను తనిఖీ చేసి అధికారులను పలు విషయాలపై ప్రశ్నించారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సరిపడా నిల్వలో ఉంచాలని, ధరల వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలని దుకాణ నిర్వాహకులకు సూచించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా వ్యవసాయ శాఖ అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి చలపతి రావు, సర్పంచ్ మన్నే రాధా రమేష్, తహసీల్దార్, ఎంపీడీఓ, పంచాయితీ సెక్రటరీ, ఇంజినీరింగ్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులుపాల్గొన్నారు.



## స్వచ్ఛ గోదావరి' సంకల్పం బాగుంది.. కానీ క్షేత్రస్థాయిలో మారాల్సింది చాలా ఉంది..!




జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):- దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న ధర్మపురి పుణ్యక్షేత్రం మరియు పవిత్ర గోదావరి నదిని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. 2027 జూన్‌లో జరగనున్న గోదావరి పుష్కరాల దృష్ట్యా, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఇటీవలే 'స్వచ్ఛ ధర్మపురి – స్వచ్ఛ గోదావరి' కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.?ప్రభుత్వ లక్ష్యం – ప్రస్తుత పరిస్థితి ?నది పవిత్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భక్తులు నదిలో పాత బట్టలు, పూజా ద్రవ్యాలు వేయకూడదని మంత్రి పిలుపునిచ్చారు. అయితే, క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలిస్తే అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోంది.?వ్యర్థాల కుప్పలు: గోదావరి తీరమంతా ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారం పేరుకుపోయి ఉండటంతో భక్తులు స్నానాలు ఆచరించడానికి జంకుతున్నారు.?మురికి నీరు: డ్రైనేజీ నీరు నేరుగా నదిలోకి చేరుతుండటంతో నీరు నల్లగా మారి దుర్వాసన వస్తోంది.?గత పాలన నుండి నేటి వరకు.. గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన కొప్పుల ఈశ్వర్ హయాంలోనూ అభివృద్ధి పనులు జరిగినప్పటికీ, నదిలోకి మురికి నీరు చేరకుండా శాశ్వత పరిష్కారం చూపలేకపోయారనే విమర్శలు ఉన్నాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ డంపింగ్ యార్డ్ మరియు నిలిచిపోయిన డ్రైనేజీ పనులపై దృష్టి పెడతామని హామీ ఇచ్చారు. ఫిబ్రవరి 27న ఒక కన్సల్టెన్సీ బృందం కూడా క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపింది. అధికారుల స్పందన అవసరం?మంత్రి ''స్వచ్ఛ గోదావరి' సంకల్పం నెరవేరాలంటే, క్షేత్రస్థాయిలో మున్సిపల్ అధికారులు మరియు పారిశుధ్య సిబ్బంది మరింత కఠినంగా పని చేయాల్సి ఉంది. పుష్కరాల నాటికి నదిని అద్దంలా తీర్చిదిద్దుతామన్న పాలకుల మాటలు క్షేత్రస్థాయిలో కార్యరూపం దాల్చాలని భక్తులు మరియు స్థానిక ప్రజలు కోరుతున్నారు.



## రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన వేం నరేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

గండిపేట(క్రైం మిర్రర్): కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాజ్యసభకు ఎన్నికవుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్‌రెడ్డికి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సేవలో నిరంతరం ముందుండే ఆయన రాబోయే రోజుల్లో రాజ్యసభ వేదికగా రాష్ట్ర ప్రయోజనాలను మరింత బలంగా వినిపిస్తూ, ప్రజల ఆశయాలను నెరవేరుస్తారని మనస్ఫూర్తిగా విశ్వసిస్తున్నామన్నారు. విజయయాత్ర ఇలాగే నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక వేడుకలను నిర్వహిస్తు

### నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి



గండిపేట(క్రైం మిర్రర్): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సమాజ అభివృద్ధిలో మహిళల పాత్రను గుర్తు చేసుకుంటూ ప్రత్యేక వేడుకలను నిర్వహిస్తున్నట్లు నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మార్చి 8వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు రాజేంద్రనగర్ నియోజకవర్గం, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని భావన ఋషి కాలనీలో ఉన్న శ్రీ మార్కండేయ ట్రస్ట్ భవనంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నవ యువ యూత్ క్లబ్ మరియు మానవ సేవే మాధవ సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో, రంగారెడ్డి జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు కొంపల్లి జగదీష్ సహకారంతో ఈ వేదికను సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ.. మహిళలు కేవలం కుటుంబాన్ని నడిపించే శక్తి మాత్రమే కాకుండా విద్య, వైద్యం, రాజకీయాలు, సామాజిక సేవ వంటి రంగాల్లో విశేష కృషి చేస్తూ దేశాభివృద్ధికి దోహదపడుతున్నారని కొనియాడారు. ఈ వేడుకల్లో భాగంగా సేవా భారతి విద్యార్థులచే ప్రదర్శించబడే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. మహిళల ప్రతిభను ప్రతిబింబించేలా పలు ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక మహిళలు, హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. వేదికను అందించిన శ్రీ మార్కండేయ ట్రస్ట్ ప్రతినిధులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## నేతాజీ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి

### టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి





క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి: నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "మీరు నాకు రక్తం ఇస్తే – నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తాను" అంటూ దేశ స్వాతంత్ర్యం కోసం యువతను ఉద్యమంలోకి తీసుకొచ్చిన మహానేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తి నేటి తరాలకు మార్గదర్శకమని, దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన మహానేతల్లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ అగ్రగణ్యుడని, ఆయన ధైర్యసాహసాలు, త్యాగం, దేశభక్తి భారత యువతకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. నేతాజీ స్థాపించిన ఆజాద్ హింద్ ఫౌజ్ ద్వారా దేశ స్వాతంత్ర్య పోరాటానికి కొత్త ఊపునిచ్చారని, ఆయన ఆశయాలు దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయని, దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ నేతాజీ చూపిన మార్గంలో నడవాలని ఈ సందర్భంగా యువతకు పిలుపునిచ్చారు. మిత్ర ఫౌండేషన్ వారు తమ ఫౌండేషన్ ద్వారా కల్వకుర్తి పట్టణ కేంద్రంలో తమ సేవా కార్యక్రమాల ద్వారా పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉంటూ విజయవంతంగా తమ 100 కార్యక్రమాలు పూర్తి చేసుకొని యువతకు స్ఫూర్తిగా నిలిచిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం కల్వకుర్తి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేయడం అభినందనీయం అని మిత్ర ఫౌండేషన్ కార్యక్రమాలు ఇంకా పెద్ద ఎత్తున ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ ఫౌండేషన్ సభ్యులకు తన అభినందలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ ఫౌండర్ కుడుముల చంద్రకాంత్ రెడ్డి,అధ్యక్షులు కుకుడాల శ్రీకాంత్ నేత, మిత్ర ఫౌండేషన్ సబ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

### ఎంపీడీవో కార్యాలయంలో ప్రారంభం



క్రైమ్ మిర్రర్ వలిగొండ:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యొక్క పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి, ప్రారంభించిన ప్రతిష్టాత్మక కార్యక్రమం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుకార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాలు ఏడుదశలలోజరగను న్నాయి,అందులో భాగంగా శుక్రవారం మండల ప్రజా పరిషత్తు కార్యాలయం వలిగొండ మండలం లో పరిసరాలు, పర్యావరణ పరిశుభ్రత మరియు ఫైల్స్ క్లియరెన్స్ చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పంచాయతి అధికారి వై ప్రేమలత సీనియర్ సహాయకులు కె. రాధాకుమార్,జూనియర్,సహాయకులు ,యం.డి.సమీఉద్దీన్ ,గ్రామపంచాయతీ కార్యదర్శులు,ఆఫీసు సబార్డినెట్లు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 శనివారం 7-3-2026

# పట్టణ పరిశుభ్రత మనందరి బాధ్యత





## చౌటుప్పల్ పట్టణాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా....

### చౌటుప్పల్లో "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" ప్రారంభం...

### మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్

### మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి

### వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్

**చౌటుప్పల్,మార్చి 06, క్రైమ్ మిర్రర్ :** రాష్ట్రంలో శుక్రవారం మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' పేరిట 99 రోజుల కార్యాచరణను అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.ప్రజాప్రభుత్వం మూడోసారి ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతోంది గ్రామ, వార్డు సభలు నిర్వహించి ప్రజాసమస్యలు తెలుసుకుని పరిష్కరించడం..పది వారాలపాటు క్రీడలు, విద్యా,వైద్యం,సంక్షేమం, వ్యవసాయం, యువత నైపుణ్యాలు వంటి అంశాలపై విడతలవారీగా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అలాగే ప్రత్యేక విభాగం శాఖ కార్యక్రమాలపై వారోత్సవాలను ప్రభుత్వం చేపట్టనుంది." ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" పేరిట 99 రోజుల కార్యచరణలో భాగంగా శుక్రవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి గ్రామంలో మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ వార్డు కౌన్సిలర్లు, అధికారులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. మున్సిపల్ చైర్ పర్సన్ ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు.ఐదో వార్డులో శుభ్రత కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి పని చేశారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను ప్రజలు నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. అందరి సహకారంతో చాటుపల్ పట్టణాన్ని అభివృద్ధి దిశలో నడిపిస్తామన్నారు. ఎమ్మెల్యే సహకారంతో "స్వచ్ఛ చౌటుప్పల్" సాధనకై శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. పట్టణ పరిశుభ్రత లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. వేగంగా విస్తరిస్తున్న చౌటుప్పల్ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని, అధికారులు,సిబ్బంది, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేస్తూ చౌటుప్పల్ పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుకుందామని మున్సిపల్ వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్ తెలిపారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు, పారిశుద్ధ్య విభాగం అధికారులు,మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులచే ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుదామని మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి,ఏఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్, 20 వార్డులలోని కౌన్సిలర్లు, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పరిశీలకులు రవిశంకర్, మోగుదాల రమేష్ గౌడ్, చింతల సాయిలు, బత్తుల విప్లవ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపాలిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన లో అందరిని భాగస్వామ్యులు చేయండి

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** నేలకొండపల్లి ప్రజా పాలన... ప్రగతి ప్రణాళిక ను విజయవంతం చేసేందుకు ప్రతీ ఒక్కరిని భాగస్వామ్యులను చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ, యం.యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయం లో శుక్రవారం సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల యాక్షన్ ప్లాన్ ను విజయవంతం చేయాలని సూచించారు. శాఖల వారీగా ఇచ్చిన లక్ష్యాలను నూరు శాతం పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమాల అమలు లో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. షెడ్యూల్ ప్రకారం అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాలు విజయవంతం చేసి, ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ సమావేశంలో తహశీల్దార్.వి.వెంకటేశ్వర్లు, మండల విద్యాశాభాధికారి నీ చలపతిరావు పంచాయతీ తదితరులు పాల్గొన్నారు

# వైద్య విద్య అభివృద్ధికి సకల సదుపాయాలు: ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**గుడి పేట ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థుల కోసం బస్సులు ప్రారంభం**



**మంచిర్యాల,మార్చి 6 (క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ వైద్య కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం హాజీపూర్ మండలం గుడిపేటలోని ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థుల రవాణా సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మూడు బస్సులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, కళాశాల వైస్ ప్రిన్సిపాళ్లు రేఖ, జగతీ దేవిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ విద్యార్థుల రవాణా సౌకర్యం కోసం రూ.80 లక్షల వ్యయంతో మూడు బస్సులను సమకూర్చినట్లు తెలిపారు. ఇందులో ఎంపీ నిధులతో రెండు బస్సులు, డీఎంఎఫ్టీఈ నిధులతో ఒక బస్సు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు వచ్చి ఇక్కడ చదువుకుంటున్నందున వారికి అవసరమైన వసతులు కల్పించడం తమ బాధ్యత అని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ గుడిపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో సుమారు వెయ్యి మంది విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. వారికి అవసరమైన ల్యాబ్స్, ఫ్యాకల్టీ, తరగతి గదులు తదితర సదుపాయాలు కల్పించినట్లు చెప్పారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న నూతన ప్రభుత్వ ఆసుపత్రిని త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఎన్నికల కోడ్ కారణంగా బస్సుల ప్రారంభంలో ఆలస్యమైందని పేర్కొన్నారు.కార్యక్రమంలో మెడికల్ కాలేజీ హెచ్ఓడీ శ్రీకాంత్, ఏడీ తులసీదేవి, డీసీసీ ప్రతినిధి రఘునాథ్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.




# జీయా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామానికి చెందిన అమరజీవి, యుటిఎఫ్ ఉమ్మడి రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, ఖమ్మం జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు సయ్యద్ జియావుద్దీన్ గత ఏడాది గుండెపోటుతో మృతి చెందారు. జియా సార్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు నవతెలంగాణ ఖమ్మం రీజినల్ మేనేజర్ సయ్యద్ జావిద్ జియా చారిటబుల్ ట్రస్ట్ ను స్థాపించి సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగాశుక్రవారం సుబ్లేడు జిల్లా పరిషత్ పాఠశాలలో ఆరవ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు పెన్నులు, పరీక్ష ప్యాడ్స్ సయ్యద్ జీయావుద్దీన్ జ్ఞాపకార్థం పంపిణీ చేశారు. స్కూల్ హెడ్మాస్టర్ గోపాలరావు అధ్యక్షతన జరిగిన సభలో గ్రామ సర్పంచ్ సంగబత్తుల స్వాతి రెడ్డి మాట్లాడుతూ.. జియా సార్ జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలకు చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం జియా సార్ కుమారుడు సయ్యద్ జావిద్ మాట్లాడుతూ.. తన తండ్రి జ్ఞాపకార్థం మరిన్ని సేవా కార్యక్రమాలకు చేపడతానని తెలిపారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో బాగా రాసి పాఠశాలకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని చెప్పారు. మీకు భవిష్యత్తులో అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ రిటైర్డ్ టీచర్ వనవాసం జనార్దన్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు సంగబత్తుల సుమన్ రెడ్డి, సీఐటీయూ మండల నాయకులు వశపోంగు వీరన్న, ఉపసర్పంచ్ భూక్యా కానీల్ కుమార్ నాయక్, యుటిఎఫ్ మండల అధ్యక్షుడు రవిబాబు, గ్రామ కాంగ్రెస్ పార్టీ వర్డ్ మెంబర్స్ భూక్యా అచ్చమ్మ, సతీష్,మాజీ సర్పంచ్ లు, భూక్యా వీరన్న నాయక్, మాజీ ఉపసర్పంచ్ బత్తుల వెంకటనారాయణ, మాజీ వర్డ్ మెంబర్స్, గుంజ యలమంద, గడ్డం కరుణాకర్ రెడ్డి, గంధసిరి నవీన్, చంద్ పాషా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# నూతన హోటల్ ను ప్రారంభించిన సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో నూతనంగా నెలకొల్పిన భోజన టిఫిన్ హోటల్ ను స్థానిక సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలిగొండ మండల కేంద్రం మీదుగా ఎంతోమంది ప్రయాణికులు ప్రయాణం చేస్తూ ఉంటారు వారికి నాణ్యమైన భోజన సదుపాయాన్ని కల్పించి నాణ్యమైన ఆహారాన్ని భోజన ప్రియులకు అందించాలనిఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తిని సహదేవ్ గౌడ్,కాసుల వెంకన్న,బత్తిని లింగయ్య,బందారపు లింగస్వామి,కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు కొండూరు అజయ్ కుమార్ గౌడ్, మారగోని నరసింహ, బెలిదే నాగేశ్వర్, పోలెపాక జానకి రాములు,కొండూరు సాయి,తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టిక ఆహారం తీసుకోవాలి : సర్పంచ్ రమాదేవి

మునుగోడు క్రైమ్ మిర్రర్ : అంగన్వాడి కేంద్రాల్లో మెనూ పాటించాలి అని సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ అన్నారు..అంగన్వాడి పోషణ మాసంలో భాగంగా మండల కేంద్రంలోని 1 మరియు కమ్మగూడెం అంగన్వాడి కేంద్రాల్లో అన్న ప్రసాన్న కార్యక్రమం నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ పాల్గొని చిన్నారులకు అన్న ప్రసన్న చేశారు. .పిల్లలకు నాణ్యమయిన భోజనం అందించాలని సూచించారు..గర్భిణీ స్త్రీలు,బాలింతలు తగు జాగ్రతలు తీసుకోవాలన్నారు. అంగన్వాడి టీచర్లు గాలి ధనమ్మ,విక్టోరియా, చిన్నారులు,గర్భిణీ స్త్రీలు బాలింతలు పాల్గొన్నారు..



# నేలకొండపల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం
# ఆరుగురు ఇంటర్మీడియట్ విద్యార్థులకు తీవ్ర గాయాలు

## ఖమ్మం ఆస్పత్రికి తరలింపు
## ఇద్దరు పరిస్థితి విషమం



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** నేలకొండపల్లి మండలంలోని సింగారెడ్డిపాలెం కొరటేనే గుట్ట మూలమలుపు వద్ద శుక్రవారం మధ్యాహ్నం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇంటర్మీడియట్ చదువుతున్న ఆరుగురు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు ఎంద్రాతి విశాల్ తండ్రి నాగేశ్వరరావు సదాశివపురం. జిల్లపల్లి జస్వంత్ తండ్రి నాగేశ్వరరావు సదాశివపురం, పొట్ట ఆకాష్ తండ్రి శ్రీను కొంగర గ్రామం వీరు ముగ్గురు సింగారెడ్డిపాలెంలోని గురుకుల పాఠశాల, కళాశాల పరీక్షా కేంద్రం నందు పరీక్షలు రాసి నేలకొండపల్లి తమ బైకుపై వస్తున్నారు. నేలకొండపల్లిలోని గౌతమి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు బచ్చలకూరి అభినవ్(జానీ) తండ్రి సత్యనారాయణ కోరట్లగూడెం, వాసంశెట్టి ఉదయ్ తండ్రి లక్ష్మణరావు అమ్మగూడెం, బోయిన ఉదయ్ తండ్రి ఆంజనేయులు ఆరెగూడెం గ్రామం, వీరు ముగ్గురు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో పరీక్షలు వ్రాసి నేలకొండపల్లి నుండి వారి స్వగ్రామాలకు తమ బైకుపై వెళుతున్నారు. ఈ క్రమంలో సింగారెడ్డిపాలెం కొరటేనే గుట్టవద్దకు రాగానే రెండువైపులా ఆటోలను ఓవర్ స్పీడ్ క్రాస్ చేసే సమయంలో రెండు బైకులు ఎదురుగా వేగంగా ఢీకొట్టడంతో రెండు బైకులపై ఉన్న ఆరుగురు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన అటుగా వెళుతున్న వాహనదారులు వెంటనే 108 అంబులెన్స్ ఫోన్ చేయడంతో గాయాలైన ఆరుగురు విద్యార్థులను వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో ప్రాథమిక చికిత్సలు అందించారు. అనంతరం స్థానిక వైద్యుల సలహా మేరకు 108 అంబులెన్స్ లో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. ఒకే ప్రమాదంలో ఆరుగురు విద్యార్థులకు తీవ్ర గాయాలు కావడంతో వారి కుటుంబ సభ్యుల రోదనలు, గ్రామస్తులతో స్థానిక ప్రభుత్వాసుపత్రి ఆవరణమంతా హృదయ విధారకంగా మారింది. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై పి సంతోష్, తహసిల్దార్ వి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో ఎం ఎర్రయ్య తమ సిబ్బందితో ఆసుపత్రిని సందర్శించి జరిగిన ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్సై పి సంతోష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# ఎక్సైజ్ శాఖ విస్తృత దాడులు

### రెండు బైకులు, 600 కిలోల నల్ల బెల్లం సీజ్.. ఒకరిపై కేసు నమోదు

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని వంగూరు మండలం తిరుమలగిరిలో శుక్రవారం ఎక్సైజ్ పోలీసులు విస్తృతంగా దాడులు నిర్వహించారు. తెలంగాణ ప్రొహిబిషన్ ఎక్సైజ్ కమిషనర్ హరి కిరణ్, ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాద్రీల ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఈ దాడులు చేపట్టినట్లు ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబ్నగర్ జిల్లా డిప్యూటీ కమిషనర్ విజయభాస్కర్ రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా ఎక్సైజ్ అధికారిని గాయత్రి సూచన మేరకు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో దాడులు చేపట్టినట్లు తెలిపారు. వంగూరు మండలం తిరుమలగిరిలో దాడులు నిర్వహించి నాటు సారా తయారీ, నల్లబెల్లం సరఫరా నిల్వలపై దాడులు జరిపి రెండు ద్విచక్ర వాహనాలు, 600 కిలోల నల్ల బెల్లం, నాలుగు లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని నల్లబెల్లం అక్రమ సరఫరా చేస్తున్న మూడవత్ హనుమంతు అనే వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపించినట్లు పేర్కొన్నారు. ఎన్ఫోర్స్మెంట్ సీఐ వెంకటేశ్వర్ రెడ్డి జబ్బర్ ఎస్సై నాగరాజు కల్వకుర్తి ఎస్ఐ వివేక్ సిబ్బంది జనార్ధన్ నార్య పరశురాం జ్యోతి తదితరులు ఉన్నారు.

# గ్రామాల పరిశుభ్రతలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

### నాగినేపల్లి గ్రామంలో పర్యటించిన జిల్లా కలెక్టర్

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**యాదాద్రి జిల్లా .మార్చి 06, క్రైమ్ మిర్రర్:** 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యచరణలో భాగంగా పట్టణాలు, గ్రామాలలో జరిగే పరిశుభ్రత కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,ప్రజలందరూ భాగస్వాములై గ్రామాల పరిశుభ్రతకు తోడ్పడాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాన్ని బొమ్మల రామారం మండలం నాగినేపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామం లో చేపట్టిన పరిశుభ్రత పనులపై సంబంధిత అధికారులతో చర్చించారు. కలెక్టర్ గ్రామంలో పర్యటిస్తూ పరిశుభ్రత,పారిశుధ్యం పనులు గ్రామంలో పూర్తి స్థాయిలో నిర్వహించాలన్నారు. గ్రామంలోని ప్రతి కాలనీలో చెత్త లేకుండా శుభ్రం చేయాలన్నారు. మురికి కాల్వలను,రోడ్డులకు ఇరువైపులా ఉన్న చెత్తను శుభ్రం చేయాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిశుభ్రమైన త్రాగునీరు సరఫరా కోసం ట్యాంకులలో క్లోరినేషన్ చేపట్టాలన్నారు. వాటర్ ట్యాంక్ లు ప్రతి నెల క్లీన్ చేయాలన్నారు. అదేవిధంగా ఆర్థిక సంవత్సరానికి మార్చి నెల చివరి నెల కావడంతో ఇంటి పన్నులను వసూలు చేసి కూడా క్లియర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ శ్రీనివాస్, హౌసింగ్ పీడీ శ్రీ రాములు, ఎంపీడీవో, సర్పంచ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సి ఎన్ ఎ పి ఎస్ ఒలింపియాడ్స్ లో ఖమ్మం జమ్మిబండ నారాయణ విద్యార్థుల ప్రతిభ

### సిఎన్ ఏపీఎస్ చరిత్రలోనే ఇదొక సువర్ణాధ్యాయము



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** దేశవ్యాప్తంగా జరిగిన సి ఎన్ ఎ పి ఎస్ 2025-26 ఫలితాల్లో ఖమ్మం జమ్మిబండ నారాయణ ఇ-టెక్నో స్కూల్ (కెఎంఎం ఈఎన్ సిఎస్)విద్యార్థులు అద్భుత ప్రతిభతో ఆకట్టుకున్నారు .1 తరగతి నుండి 10వ తరగతి వరకు నిర్వహించిన వివిధ విభాగాల్లో విద్యార్థులు జాతీయ మరియు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి ఖమ్మం జమ్మిబండ నారాయణ పాఠశాల కీర్తిని చాటారు . ముఖ్యంగా ఇంటర్నేషనల్ స్టాండర్డ్ సైన్స్ ఒలింపియాడ్ ( ఐఎస్ఎస్ఓ) విభాగంలో మన బ్రాంచ్ ( టీజి-కేఎంఎం-ఈ ఎన్ సిఎస్-1771 ) విద్యార్థులు సాధించిన అద్భుత ర్యాంకులలో ఖనక్ శర్మ 3వ తరగతి ఆల్ ఇండియా 12వ ర్యాంక్ మరియు రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంక్ , సామినేని యశ శ్రీ 3వ తరగతి ఆల్ ఇండియా 14వ ర్యాంక్ మరియు రాష్ట్రస్థాయిలో 5వ ర్యాంక్ , సురభి శయన్ 3వ తరగతి ఆల్ ఇండియా 18వ ర్యాంక్ మరియు రాష్ట్రస్థాయిలో 8వ ర్యాంక్ లు సాధించారు . ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో విద్యార్థుల నైపుణ్యాన్ని ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం నిర్వహించే సినాప్స్ ఒలింపియాడ్స్ ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉన్నాయని తెలిపారు . పాఠశాల స్థాయిలో పోటీ పరీక్షల విజయం కోసం అందిస్తున్న సిఓ స్పార్క్ , ఒలింపియాడ్ ,ఇ-టెక్నో వంటి ప్రత్యేక శిక్షణ మరియు అత్యున్నత స్థాయి మెటీరియల్ వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు . భారతదేశంలో విద్యా రంగంలో నారాయణే నెం.1 అని ఈ ఫలితాలు మరోసారి నిరూపించాయని అన్నారు . సిఎన్ ఏపీఎస్ చరిత్రలోనే ఇదొక సువర్ణాధ్యాయమని ఆయన కొనియాడారు. ఈ అద్భుత విజయం సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను మరియు నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని ఏజీయం మరియు ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు .

# బడంగ్పేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) బడంగ్పేట్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ ప్రసాద్ ఆధ్వర్యంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ఒకటి, రెండు ఆధ్వర్యంలో సంయుక్తంగా ఉచిత ఆరోగ్య పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఆరోగ్య శిబిరంలో విజయ డయాగ్నస్టిక్స్ సెంటర్ వైద్య బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు మరియు అధ్యాపకులకు బిపి, షుగర్, హిమోగ్లోబిన్, బాడీ మాస్ ఇండెక్స్, డెంటల్ పరీక్షలతో పాటు అమెరికన్ ఐ ఇన్స్టిట్యూషన్ వైద్యుల ఆధ్వర్యంలో కంటి పరీక్షలు చేసి వైద్య సూచనలు అందించారు.






# గొల్లపల్లి మండలంలో 'ప్రగతి ప్రణాళిక' పనుల తనిఖీ: ఎంపీడీవో రవీందర్ రావు..!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' పనులను గొల్లపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (MPDO) రవీందర్ రావు శుక్రవారం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. పారిశుధ్య నిర్వహణ మరియు విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ఆయన ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.?తొలుత గొల్లపల్లి మండల ప్రజా పరిషత్ (MPP) కార్యాలయ ఆవరణలో చేపట్టిన పారిశుధ్య పనులను ఎంపీడీవో పరిశీలించారు. కార్యాలయ పరిసరాలు అద్దంలా ఉండాలని, పారిశుధ్యం విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని సిబ్బందికి సూచించారు. రంగధామునిపల్లిలో 'సర్వశిక్షా అభియాన్' పనుల పరిశీలన,అనంతరం రంగధామునిపల్లి గ్రామంలో పర్యటించిన ఎంపీడీవో రవీందర్ రావు, అక్కడ సర్వశిక్షా అభియాన్ (SSA) నిధులతో పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకున్న ఆయన, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పనులను పూర్తి చేయాలని అధికారులను మరియు కాంట్రాక్టర్లను ఆదేశించారు.?అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ZPHS)ను సందర్శించి విద్యార్థుల వసతులను మరియు విద్యా బోధనను అడిగి తెలుసుకున్నారు.తిరుమలాపూర్ (పి డి)గ్రామ సందర్శన పర్యటనలో భాగంగా తిరుమలాపూర్ గ్రామ పంచాయతీని సందర్శించి, అక్కడ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతం కావాలని, నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో చేరుకోవాలని ఎంపీడీవో రవీందర్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది మరియు గ్రామ సర్పంచ్ లు ప్రముఖులు పాల్గొన్నారు.

# పార్టీ లైన్ తప్పిన.. కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ రాజీనామా పత్రాన్ని ఆమోదించాం...

### స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి వెల్లడి..



వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఇటీవల కాంగ్రెస్ పార్టీ బీఫామ్ తో గెలిచి... పార్టీ లైన్ తప్పిన మాజీ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్ పార్టీ నీ వద్దనుకొని, రాజీనామా రాసిన పత్రాన్ని ఆమోదించామని, పార్టీకి ఆయనకు ఎలాంటి సంబంధం లేదని శివసేన రెడ్డి వెల్లడించారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి తో కలిసి మాట్లాడారు. ముగిసిన మున్సిపల్ ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఖరార్ చేసి బలపరిచిన వారిని గెలిపించుకోవాలన్న ఉద్దేశంతో ఎవరిని రిబ్బన్స్ గా పోటీ చేయొద్దని, బీఫాం ఇచ్చిన వారిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కుండ బద్దలు కొట్టినట్లు చెప్పామని అన్నారు. కానీ కొందరు రెబల్ గా పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించే ప్రయత్నం చేసినవారిని గతంలోనే సస్పెండ్ చేసినట్లు గుర్తు చేశారు. ఇటీవల కాలంలో మున్సిపల్ చైర్మన్ పీఠం దక్కలేదని పట్టణ మాజీ అధ్యక్షుడు చీర్ల చందర్ , సతీమణి చీర్ల రజిని కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి, కాంగ్రెస్ పార్టీపై అసత్య ఆరోపణలు చేస్తూ, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందున అధిష్టానానికి నివేదిక పంపి, పార్టీ క్రమశిక్షణ తప్పిన వారిపై క్రమశిక్షణ చర్యల్లో భాగంగా, పార్టీ నుండి చీర్ల విజయచందర్ రాజీనామా చేస్తున్నట్లు ఇచ్చిన దరఖాస్తులు ఆమోదించినట్లు వెల్లడించారు. ఇప్పటినుంచి కాంగ్రెస్ పార్టీకి, చీర్ల చందర్ కి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.

# గ్రామాలలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి





**అంగన్వాడిలో చిన్నారికి అన్నప్రాసన చేసిన కలెక్టర్**

**ఇందిరమ్మ ఇండ్లలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి...**

**యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**యాదాద్రి జిల్లా,మార్చి 6, క్రైమ్ మిర్రర్ :** ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా బొమ్మల రామారం మండలం,మైసిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పర్యటించారు. గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని పరిశీలించారు.గ్రామంలో, పరిశుభ్రత కార్యక్రమాన్ని కలెక్టర్ స్వయంగా తిరిగి పరిశీలించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లడుతూ.. గ్రామంలో మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిశుభ్రత, పారిశుధ్యం వంటి కార్యక్రమాలు చేపట్టిన అందరూ గ్రామాలలో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిచ్చి విజయవంతం చేయాలన్నారు. అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించారు. వివిధ దశలలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేసుకొని ఉగాది పండగ వరకు గృహ ప్రవేశాలు చేయాలని లబ్ధిదారులకు సూచనలు చేశారు.అలాగే గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడి కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ప్రాథమిక పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారని ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటిస్తూ, ఏఏ తరగతి చదువుతున్నారని విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు.అనంతరం అంగన్వాడీ కేంద్రానికి రోజు ఎంత మంది పిల్లలు వస్తున్నారని,ఈ రోజు ఎంత మంది పిల్లలు వచ్చారని అడిగి తెలుసుకున్నారు. అందులో గర్భిణి స్త్రీ లు, బాలింతలు కూడా ఎంత మంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు గర్భిణి స్త్రీలు అంగన్వాడి కేంద్రానికి వచ్చి ఫుడ్ తింటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలు ప్రతినెల చెకప్ చేయించుకుంటున్నారా అని తెలుసుకున్నారు.కలెక్టర్ అంగన్ వాడి కేంద్రంలో ఉన్న చిన్నారికి తన చేతితో అన్న ప్రాసన చేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గ్రామాధికారులు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల భూదాన్ నిర్వాసితుల ఇండ్ల సాధన కోసం పోరాడుతాం

## వ్యవసాయ కార్మిక సంఘం రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల పిలుపు ..

### బుర్రి ప్రసాద్, పొన్నం వెంకటేశ్వరరావు, సిద్దినేని కర్ణాకర్...

**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూములలో గత 13 సంవత్సరాల నుండి ఇండ్లు వేసుకొని జీవనం కొనసాగిస్తున్న పేద ప్రజల పై వారి ఇండ్లపై అద్దాంతరంగా అరాచకంగా వందలాదిమంది పోలీస్ బలగాలతో 100 మంది రెవెన్యూ అధికారులతో ప్రభుత్వం జిల్లా మంత్రుల ఆదేశం మేరకు 24వ తారీఖు తెల్లవారుజామున 5 గంటల నుండి బుల్డోజర్లు పొక్కులేనతో ఇల్లులన్ని నేలమట్టం చేయటం ఆ ప్రజలందరినీ నిరాశులు చేయడం దుర్మార్గపు చర్యని వ్యవసాయ కార్మిక సంఘం రౌండ్ టేబుల్ సమావేశం ప్రకటించింది ఈరోజు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మెరుగు సత్యనారాయణ జిల్లా అధ్యక్షులు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం మంచిగంటి మీటింగ్ హాల్లో జరిగింది ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గొర్రె ప్రసాద్ జిల్లా కార్యదర్శి పొన్న వెంకటేశ్వరరావు బికేఎంయు జిల్లా కార్యదర్శి సిద్దినేని కర్ణాకర్ ఎమ్మెల్యే మాస్ లైన్ రైతు కూలీ సంఘం లింగయ్య పాల్గొని మాట్లాడుతూ వెలుగుమట్లలో భూదాను భూములలో ఇల్లు నిర్మించుకొని ఉంటున్న వ్యవసాయ కూలీలు పేద ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లా మంత్రుల నాయకత్వంలో పోలీస్ బలగాలతో నీళ్లను కూల్చివేయటం సరైంది కాదని 2014లోనే భూదాన్ యజ్ఞ బోర్డ్ వారికి అర్హత పత్రాలు ఇచ్చిందని దాని అనుగుణంగా వారికి ఆ ప్రాంతం ప్రభుత్వం మాలిగాయాలు కల్పించి రోడ్లు కరెంటు మంచినీటి సౌకర్యం కల్పించి పక్కా గృహాలు నిర్మాంచాల్సిన ప్రభుత్వం నిట్ట నిలువున ఇళ్లను నేలమట్టం చేయటం దుర్మార్గపు చర్య అసలు భూదాన్ బోర్డు కు ఈ స్థలం 1951 లో కలవల రాజారాం అనే వ్యక్తి 62 ఎకరాల భూమిని ఇవ్వటం జరిగింది. భూదాన్ భూమి అంటేనే పేద ప్రజలకు ఇల్లు లేని వారికి నిన్న నిర్మాణం చేసి వారికి గూడు కల్పించటం ఇది ప్రభుత్వ భూమి దాత ఇచ్చిన భూమి పేదలకు అన్ని రకాల హక్కులు ఉన్న భూమి అలాంటి భూమిపై కొంతమంది రియల్ ఎస్టేట్లో కన్ను పడి అధికారుల ప్రభుత్వ పాలకుల సహకారంతో ఆక్రమాలు చేసుకుంటూ 31 ఎకరం ఆక్రమణ చేశారు మిగిలిన భూమిలో పేదలు ఇల్లు




నిర్మించుకున్నారు అలా వారికి అన్ని హక్కులు కల్పించాల్సిన ప్రభుత్వం ఈనెల 24వ తేదీ ఆ భూమిని ఆక్రమించుకోవటం తప్పుడు చర్య నేడు ఆ నిరుపేదలందరూ నిరాశలై చల్లాచెదురుగా కుటుంబాలు పడి ఉన్నాయి వారి నిర్మించుకున్న మట్టి ఇల్లులు రేకులీలు చిన్నపాటి పక్కా ఇల్లులు మొత్తం నేలమట్టమై వస్తువులన్నీ కూడా నాశనమైపోయాయి ఎలాంటి ఆధారాలు లేకుండా అన్ని కోల్పోయి విగత జీవులుగా ఉన్నారు అట్టివారిని అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలి వారి పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని రౌండ్ టేబుల్ సమావేశం అభిప్రాయపడుతుంది తక్షణమే అదే భూమిలో పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని సర్వం కోల్పోయిన వారికి నష్టపరిహారం కల్పించాలని తక్షణమే లక్ష రూపాయలు మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి వారి హక్కు నువ్వు సాధన కోసం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలు నిర్వహిస్తామని అదే భూదాన్ భూమి వెలుగుమట్ల లోనే ఒక్కొక్కరికి100 గజాల స్థలం ఇచ్చి ప్రభుత్వమే గృహ నిర్మాణం చేయాలని మౌలిక వసతులు కల్పించాలని సర్వం నష్టపోయిన వారికి నష్టపరిహారం చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం చేయడం జరిగింది. ఈ అంశాలపై తొమ్మిదో తేదీన ఖమ్మం కలెక్టర్ ని కలిసి ఈ విషయాలు తెలియజేయాలని వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి లేఖలు రాయాలని, అన్ని వ్యవసాయ కార్మిక సంఘాలు జిల్లాలోని ప్రజా సంఘాలు నిర్ణయం చేయడం జరిగింది. ఇంకా ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రా శ్రీనివాసరావు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై విక్రం రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్ బొంతు రాంబాబు ఐద్వా జిల్లా అధ్యక్షులు మెరుగు రమణ ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ బొడ్డు మధు ఉర్దూ సంఘాల నాయకులు పెద్ద బీరవెల్లి సర్పంచ్ చింతలచెరువు కోటేశ్వరావు బోడబట్ల సుదర్శన్ కొండ కర్ణాకర్ అన్నారు వెంకటేశ్వర్లు ప్రజాసంఘాల నాయకులు ఎస్ కే మీరా బండారు రమేష్ నాగుల్ మీరా భాగం అజిత గద్దల రత్తమ్మ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా నాయకులు పాపినేని రామనర్సయ్య పడిగల నాగేశ్వరరావు వడ్లమూడి నాగేశ్వరరావు తన్నీరు కృష్ణ అర్జునరావు బంధం శ్రీనివాసరావు బట్టు పురుషోత్తం ప్రజానాట్యం మండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీనారాయణ సదానందం ఇటికల లెనిన్ మొర్రి మేకల వెంకన్న నరేష్ వెంకట్రావు ఎర్రుపాలెం వెంకట్ రాములు తూము సుధాకర్ గురవయ్య నిర్మల వెంకటేష్ కేశవ్ గాని ఉపేందర్ కూరపాటి శ్రీను మరియు వెలుగుమట్ల భూధాన నిర్వాసితులు కొమరమ్మ తోడేటి మంగమ్మ గరిడేపల్లి వెంకటేశ్వర్లు షేక్ అమీన్ పాషా తదితరులు పాల్గొన్నారు

# రెండో వార్డు అభివృద్దే లక్ష్యంగా కృషి చేస్తా

## 2వ వార్డు కౌన్సిలర్ పోలేపల్లి లక్ష్మీ ముత్తయ్య




**చౌటుప్పల్,మార్చి 06, క్రైమ్ మిర్రర్ :** రెండో వార్డు అభివృద్దే లక్ష్యంగా కృషి చేస్తానని రెండవ వార్డ్ కౌన్సిలర్ పోలేపల్లి లక్ష్మీ ముత్తయ్య అన్నారు.పుర పోరులో విజయం సాధించిన 2వ వార్డు కౌన్సిలర్ పోలేపల్లి లక్ష్మి ముత్తయ్య తాళ్లసింగారంలో శుక్రవారం వార్డు కార్యాలయం ప్రారంభం చేసి, పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వార్డు అభివృద్ధి నిరంతరం కృషి చేస్తానన్నారు. మౌలిక సదుపాయల కల్పన కోసం పాటుపడుతనన్నారు.త నను ఆదరించి విజయం అందించినందుకు రెండో వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమెను నాయకులు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మారుపాక నరసింహ, నల్ల అంజయ్య, భాజపా పుర ఉపాధ్యక్షుడు నల్ల శివప్రసాద్, నల్ల లింగస్వామి,ఎడ్ల జగన్ భాజపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# 'మహిళల జీవనోపాధికి షైన్ ప్రోత్సాహం'

తుర్కయంజాల్, మార్చి 6: మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు తుర్కయంజాల్‌లోని షైన్ స్వచ్ఛంద సంస్థ తమవంతు సహకారం అందిస్తోంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డుపాంట్ లీడర్‌షిప్ టీం, డుపాంట్ వుమెన్స్ నెట్‌వర్క్‌తో కలిసి 109మంది మహిళలకు జీవనోపాధి కిట్లను పంపిణీ చేశారు. ఈ కిట్లు మహిళలు ఆర్థికంగా ఎదిగేలా, స్వయం ఉపాధి సాధించేందుకు ఉపయోగపడుతుందని వారు తెలిపారు. సమాజ అభివృద్ధి పట్ల తన నిబద్ధతలో భాగంగా డుపాంట్ సంస్థ ఒక కంప్యూటర్ ల్యాబ్‌కు పవర్ బ్యాకప్ సదుపాయాన్ని అందించింది. దీని ద్వారా విద్యార్థులకు అంతరాయం లేకుండా కంప్యూటర్ విద్య అందించడానికి, డిజిటల్ విద్య, మౌలిక వసతులను బలోపేతం చేయడానికి సహాయపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షైన్ ఎన్జీవో వ్యవస్థాపకురాలు డా.పరమేశ్వరి, డుపాంట్ లీడర్‌షిప్ టీమ్ సభ్యులు, షైన్ ఎన్జీవో ప్రతినిధులు, మహిళా లబ్దిదారులు పాల్గొన్నారు.

# జగదేవపేట శివారులో గంజాయి పట్టివేత: ఇద్దరు నిందితుల అరెస్ట్...!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** వెల్గటూర్ మండల పరిధిలోని జగదేవపేట గ్రామ శివారులో పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో నిషేధిత గంజాయి లభ్యమైంది. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి, వారిపై కేసు నమోదు చేసినట్లు వెల్గటూర్ సబ్ ఇన్స్పెక్టర్ పి. ఉదయ్ కుమార్ తెలిపారు. ఎస్సై ఉదయ్ కుమార్ తన సిబ్బందితో కలిసి జగదేవపేట శివారులో తనిఖీలు నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా కనిపిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఆపి సోదా చేశారు. కొండాపూర్ గ్రామానికి చెందిన బోరకుంట వెంకటేష్ మరియు కనుకుంట్ల కళ్యాణ్ అనే వ్యక్తులు నిషేధిత గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించారు. వారి వద్ద నుంచి 60 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులిద్దరినీ అదుపులోకి తీసుకుని, సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై పేర్కొన్నారు.

**మత్తుకు బానిస కావొద్దు - ఎస్సై హెచ్చరిక:**

ఈ సందర్భంగా ఎస్సై ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల వల్ల జీవితాలు చిన్నాభిన్నం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.కఠిన చర్యలు: గంజాయి వినియోగించినా, విక్రయించినా లేదా సరఫరా చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమాచారం అందించండి: మీ పరిసరాల్లో ఎవరైనా గంజాయి విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఆయన హామీ ఇచ్చారు.

# శ్రీ అంకమ్మ శ్రీ మహాలక్ష్మమ్మ శ్రీ మద్దిరావమ్మ అమ్మవార్ల దేవస్థానం శ్రీ త్రిశక్తి దేవాలయంలో సామూహిక కుంకుమార్చన





**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఖమ్మం 4వ డివిజన్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ ఏరియా కైకొండాయిగూడెం రోడ్ ఖానాపురం శ్రీ అంకమ్మ శ్రీ మహాలక్ష్మమ్మ శ్రీ మద్దిరావమ్మ అమ్మవార్ల దేవస్థానం శ్రీ త్రిశక్తి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఎంతో భక్తిశ్రద్ధలతో మహిళలచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొమ్ము భాస్కర్ రావు - కుసుమ దంపతులు , కోశాధికారి గుండోజు రామారావు , కార్యదర్శి రెడ్డి బోయిన వరలక్ష్మీ , ఉపాధ్యక్షులు దంతాల కేశవులు , రెడ్డిబోయిన వెంకటేశ్వర్లు , యలమందల రామారావు , ప్రచార కార్యదర్శి కేశోత్ సుందర్ , కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళ జనార్ధన చారి , సలేంద్ర మురళీధర చారి , నార్ల మల్సూరు , బూడిగె కృష్ణ , కోరు బోతుల అవినాష్ ,రెడ్డి రఘుతేజ , మామిడి మాధవి తదితరులు పాల్గొన్నారు .

# నిరంతర సాధన ద్వారా లక్ష్యాలను చేరుకోవాలి

## తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** విద్యార్థులు నిరంతర సాధన చేసి అనుకున్న లక్ష్యాలను అందిపుచ్చుకోవచ్చని తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని విజయ మేరీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యం చేరుకొనుటకు నిరంతర సాధన చేయాలని, శ్రద్ధతో చదువుకోని పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటాలని సూచించారు. ఈనాటి కార్యక్రమంలో ఎస్ఐ నాగరాజు పోలీసు సిబ్బంది పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# దయనీయా పరిస్థితిలో బుడిగ జంగాల కాలనీ

### 35 ఏళ్లుగా గుడిసెల్లోనే జీవనం...

### స్పందించకపోతే ఆమరణ నిరాహార దీక్ష...

### బీసీవై పార్టీ రాష్ట్ర పిఎసి సభ్యులు చిలకల శ్రీనివాస్ యాదవ్



**చౌటుప్పల్, మార్చి 06, క్రైమ్ మిర్రర్:** కనీస మౌలిక వసతులు లేక చౌటుప్పల్లోని బుడిగ కాలనీవాసులు దీనావస్థలో ఉన్నారని బీసీవై పార్టీ రాష్ట్ర నాయకుడు చిలకల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన పట్టణ కేంద్రంలోని బూడిద జంగాల కాలనీలో పర్యటించి అక్కడి కాలనీవాసుల కష్టాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మున్సిపాలిటీ సెంటర్లోనే గుడిసెల జీవితం సిగ్గుచేటన్నారు.అధికారుల నిర్లక్ష్యంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని బుడిగ జంగాల కాలనీ ప్రజల దయనీయ పరిస్థితిని చూసి చిలకల శ్రీనివాస్ యాదవ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 35 సంవత్సరాలుగా 50 కుటుంబాలకు చెందిన 250 మందికి పైగా ప్రజలు గుడిసెల్లోనే దయనీయ జీవనం సాగిస్తున్నారని తెలిపారు.కాలనీలో కనీస మౌలిక వసతులు లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మరుగుదొడ్లు, రహదారులు, తాగునీటి సౌకర్యం లేకపోవడంతో పాటు చెత్త, కాంప చెట్లు అధికంగా ఉండటంతో ఇటీవల పస్తం లక్ష్మమ్మ అనే మహిళ పాము కాటుకు బలైపోయిన ఘటన పరిస్థితుల దారుణతను తెలియజేస్తోందన్నారు.తాగునీటి కొరత వల్ల వాడుక నీటిని తాగాల్సి వస్తుండటంతో ప్రజలు ఫ్లోరైడ్, పక్షవాతం వంటి సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు. కొంతమందికి ఇంకా రేషన్ కార్డులు లేకపోవడం, వృద్ధులకు పెన్షన్లు రాకపోవడం బాధాకరమన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి కాలనీలో రోడ్లు, విద్యుత్, తాగునీరు, వాటర్ ట్యాంకులు, వాటర్ ప్యూరిఫయర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, లేకపోతే ప్రభుత్వ భూమిలో ప్లాట్లు కేటాయించి ఇళ్లు నిర్మించాలని కోరారు.ఈ విషయాన్ని ప్రత్యేకంగా మున్సిపల్ కమిషనర్, ఎంఆర్వో, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తున్నామని తెలిపారు. ఈ సమస్యను బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ కి వివరించి ఆయన ఆదేశాల మేరకు అవసరమైతే ఈ కాలనీ ప్రజల కోసం ఆమరణ నిరాహార దీక్షకు కూడా సిద్ధమని చిలకల శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు.

20 రోజుల్లో సమస్యలు పరిష్కరించకపోతే కాలనీ ప్రజలతో కలిసి ఎంఆర్వో,మున్సిపల్ కార్యాలయాల ముందు భారీ ధర్నా నిర్వహిస్తామని బీసీవై పార్టీ తరఫున ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీవై మండల ఇన్చార్జి ఆదెపు బిక్షపతి, భగత్, నరసింహ, రాములు, లింగస్వామి, చిన్న యాదయ్య, జంగయ్య, బుచ్చయ్య,మాంకాళి, కృష్ణ,సాలమ్మ, భారతమ్మ పాల్గొన్నారు.

# ముత్తంగిలో 6 కిలోల గంజాయి స్వాధీనం ముగ్గురు అరెస్ట్



పటాన్చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 06: ముత్తంగి గ్రామ శివారులో పోలీసులు గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. పోలీసుల సమాచారం మేరకు ఒడిశా నుంచి ముంబైకి ఎండు గంజాయి తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం అందడంతో ఎస్ఐ ఆసిఫ్ సిబ్బందితో కలిసి ఎన్హెచ్-65 రోడ్డుపై ట్రాఫిక్ ఔట్పోస్ట్ వద్ద మాటు వేసి తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో వీఎ 10 జ= 4079 నంబర్ గల డీసీఎంను ఆపి తనిఖీ చేయగా అందులో 6 కిలోల ఎండు గంజాయి లభ్యమైంది. వాహనంలో ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా వారు మహారాష్ట్రకు చెందిన విశాల్ రమేష్ పవర్ (24), అనిల్ బాబ్రువాన్ కలే (37), మాణిక్ కుమార్ నారాయణభాయ్ పవార్ (27) గా గుర్తించారు. వీరు ఒడిశాకు చెందిన అశోక్ నాయక్ వద్ద తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి మహారాష్ట్రలో ఎక్కువ ధరకు విక్రయిస్తూ డబ్బులు సంపాదిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుల వద్ద నుండి 6 కిలోల గంజాయి, డీసీఎం వాహనం, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.3 లక్షలు, డీసీఎం వాహనం విలువ రూ.10 లక్షలు, మొబైల్ ఫోన్ల విలువ రూ.30 వేలుగా పోలీసులు తెలిపారు. మొత్తం రూ.13.30 లక్షల విలువైన వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ ఆసిఫ్ ఫిర్యాదు మేరకు ఎస్హెచ్ఓ వినాయక్ రెడ్డి కేసు నమోదు చేయగా, తదుపరి దర్యాప్తును ఎస్ఐ అభిమాన సింగ్ నిర్వహిస్తున్నారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. పోలీసుల సమాచారం ప్రకారం, నిందితులపై ఇప్పటికే పెద్ద అంబర్పేట్ పోలీస్ స్టేషన్ మరియు ఆంధ్రప్రదేశ్ లోని ఇచ్ఛాపురం పోలీస్ స్టేషన్ లో కూడా గంజాయి కేసులు ఉన్నట్లు తెలిపారు.



# పచ్చదనం-పరిశుభ్రతలో భాగస్వామ్యం కావాలి

**ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.**

**మున్సిపల్ చైర్ పర్సన్, ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు.**

**కోదాడ మార్చి 06( క్రైమ్ మిర్రర్):** కోదాడ పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని మున్సిపల్ చైర్పర్సన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శు క్రవారం రాజీవ్ చౌక్ వద్ద కమిషనర్ రమాదేవి, డిఎస్పి శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లతో కలిసి ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి ప్రతిజ్ఞ చేశారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ మార్చి 6 నుండి 15 వరకు పట్టణంలోని అన్ని వార్డులలో ప్రత్యేక పారిశుధ్య పనులు, ఫాగింగ్, మరియు ఫైల్ క్లియరెన్స్ వంటి పనులను చేపట్టనున్నట్లు తెలిపారు.పట్టణంలోని ప్రధాన రహదారుల శుభ్రత కోసం మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో స్వీపింగ్ యంత్రాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు.పట్టణ పారిశుధ్యం మరియు పచ్చదనం పెంపొందించుటలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని చైర్ పర్సన్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అన్ని పార్టీల నాయకులు మున్సిపల్ అధికారులు, మెప్మా రిసోర్స్ పర్సన్లు, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు





# రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఆకస్మిక తనిఖీలు

**ఆరభద్రత చట్టం అమలు తీరును పరిశీలించిన చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఆహార భద్రతా చట్టం అమలు తీరును పరిశీలించేందుకు రాష్ట్ర ఫుడ్ కమిషన్ బృందం నాగర్కర్నూల్ జిల్లా కల్వకుర్తి వెల్దండ మండలాల్లో శుక్రవారం పర్యటించింది. ఈ పర్యటనలో ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, సభ్యుడు గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. వెల్దండ, కల్వకుర్తి మండలాల్లో విస్తృతంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పలు ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, రేషన్ షాపులు, ఆస్పత్రులు రేషన్ గోదాంలను పరిశీలించారు. వెల్దండలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషన్ బృందానికి పాఠశాలలో ఉన్న సమస్యలను విద్యార్థులు తెలియజేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం మెనూ ప్రకారం లేదని గుర్తించారు. భోజనం నాణ్యతపై సిబ్బందిని ఫుడ్ కమిషన్ చైర్మన్ ప్రశ్నించారు. సిబ్బంది నిర్లక్ష్యంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. హాస్టల్ వసతులను మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఆహార భద్రతా చట్టం అమలులో ఎక్కడా నిర్లక్ష్యం ఉండకూడదని చైర్మన్ హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకుంటామని కమిషన్ వెల్లడించింది. తరువాత కల్వకుర్తిలోని పాఠశాలలు, ఆసుపత్రి రేషన్ బియ్యం గోదాంలను కూడా కమిషన్ బృందం ఆకస్మికంగా తనిఖీ చేసింది. అనంతరం కల్వకుర్తి తహసీల్దార్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆహార భద్రత విషయంలో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు.



# రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు పుణ్యకార్యాలు

**మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

**కోదాడ, మార్చి 06 (క్రైమ్ మిర్రర్) :** కోదాడ:మున్సిపల్ తమ్మర లో బిఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఇఫ్తార్ విందును ప్రారంభించి మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం లో మైనార్టీల సంక్షేమ పెద్దపీట వేశామని తెలిపారు. మాజీమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పాలన స్వర్ణ యుగం అని ఆయన తెలిపారు. రానున్నది టిఆర్ఎస్ ప్రభుత్వం ముస్లిం మైనారిటీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగ నిర్వహించుకోవాలని ముందస్తుగా రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు కమతం వెంకటేశ్వరి వెంకటేశ్వరావు, కోదాటి కృష్ణయ్య, కనకాల శ్రీధర్, కోదాడి నరసింహారావు, సిద్ధల వెంకటరమణ, పుట్టబంతి ఎల్లయ్య, చంద్రమోహన్, చిన్నం జాన్ బాబు, గుండె రాజేష్ , బొజ్జ గోపి, ఆలూరి వెంకటేశ్వర్లు, బండారు వెంకట్ నారాయణ, ఇటికెల పవన్ చారి, సతీష్, కార్తీక్. రాంబాబు, షేక్ పెద్ద నషీర్, రవితేజ, షేక్ నషీర్, , గోరే మియా వహీద్ స్టార్ వమిర సైదాంబి, మస్తాన్ నాగుల మీరా తదితరులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# వివిధ కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ పాలకి సురేష్



**కోదాడ, మర్చి 06(క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని దోరకుంట గ్రామంలో నూతనంగా శాంక్షన్ అయినా స్త్రీశక్తి భవనానికి భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ పాలకి సురేష్ పాల్గొని భూమి పూజ శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం నెమలిపురి కాలనీ రోడ్ కు సిసి రోడ్ కు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాలకి సురేష్ మాట్లాడుతూ కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో దోరకుంట గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని వారి ఆశయాలకు అనుగుణంగా గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ పత్తిపాక రమాదేవి, మహిళా సంఘాల అధ్యక్షులు నీలవేణి, ఫాతిమా, గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్స్ కస్పరాజు ఉపేంద్ర, షేక్ హామీనా, దాసరి ఉమా, పత్తిపాక రాము, శీలం నాగమణి, వనపర్తి పిచ్చయ్య, కన్నె రామకృష్ణ, పాలడుగు జాన్, కొనపర్తి తిరుమల చారి, కాంగ్రెస్ నాయకులు గద్దల వెంకటేశ్వర్లు, అధ్యక్షులు పత్తిపాక వెంకటేశ్వర్లు, ఒగ్గు నాగేంద్రబాబు, సుంకర మల్లేష్,ఈమని పిచ్చిరెడ్డి, పత్తిపాక రామ్మూర్తి, పత్తిపాక రమేష్, వీరస్వామి, శీలం బజార్, దాసరి వీరబాబు, నోముల బాలకృష్ణ, గ్రామంలోని పెద్దలు , సంభావన సంఘ లీడర్లు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99 రోజుల పాటు జరిగే కార్యక్రమాలు శుక్రవారం నుండి ప్రారంభం అయ్యాయి. మొదటి రోజు కార్యాలయాల శుభ్రత, వాడని సామగ్రి తొలగింపు చేపట్టారు.మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో సునీత కార్యక్రమాన్ని ప్రారంభించారు. తరువాతి రోజుల్లో పాఠశాలలు, అంగన్వాడీలు, మార్కెట్లు, బస్ స్టాండ్లు వంటి ప్రజా సంస్థలను శుభ్రపరచడం, ఇంటింటా చెత్త సేకరణ, ఘన వ్యర్థాల తొలగింపు, ఈ--వేస్ట్ సేకరణ వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అలాగే రోడ్లు, కాలువల శుభ్రత, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల శుభ్రపరిచడం, వాడుకలో లేని బావులు మూసివేత వంటి పనులు జరుగుతాయని ఎంపిడిఓ తెలిపారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు


# రాజేంద్రనగర్ కొత్వాల్ గూడ లో ఎకో పార్కును ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి





**గండిపేట్ : (క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని కొత్వాల్ గూడ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సాయంత్రం ఎకో పార్కును ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం అభివృద్ధి కోసమే పనిచేస్తుందని తెలిపారు. బిఆర్ఎస్ బిజెపి పార్టీలు పనిగట్టుకుని ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను అడ్డుకొనే కుట్రలు చేస్తుందని దుయ్యబట్టారు. శంషాబాద్ ప్రాంతం ప్రపంచంలోని అభివృద్ధిని చెందిన నగరాలతో పోటీపడి స్థాయికి అభివృద్ధి జరుగుతుందని జోష్యం చెప్పారు. గుజరాత్ లోని సబర్మతి నదికి తీసుకొని విధంగా తెలంగాణలోని మూసినిదిని అభివృద్ధి చేసేందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుంటే కొందరు దుష్టశక్తులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మూసి నిర్వాసితులకు అన్యాయం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు మూసీ నదిలో చెత్త మురికి పేరుకుపోయిందని అలాంటి వాతావరణంలో ఉండాలని ఎవరు కోరుకోరని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. మూసి పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేసి వ్యాపారాలను విస్తరిస్తామని తెలిపారు. రాజేంద్రనగర్ కొత్వాల్ గూడ లో ఏకో పార్కును ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి జరగాలంటే కొందరు భూమి కోల్పోవాల్సి ఉంటుంది. కానీ ఎవరికి అన్యాయం చేయం అందరితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



## ఉపాధి హామీ పనులను పరిశీలన

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రము లో కొనసాగుతున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ఎంపీడీవో సునీత శుక్రవారం పరిశీలించారు. పనులు జరుగుతున్న ప్రదేశాలను సందర్శించి కార్మికుల హాజరు, పనుల నాణ్యతపై ఆమె ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యతతో చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్మికులకు సరైన సదుపాయాలు కల్పించాలని, సమయానికి వేతనాలు అందేలా చూడాలని తెలిపారు. గ్రామాభివృద్ధికి ఉపాధి హామీ పథకం ఎంతో ఉపయోగపడుతుందని, అందరూ బాధ్యతగా పనిచేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ స్వరూప, ఫీల్డ్ అసిస్టెంట్ గుండాల లింగయ్య, కూలీలు పాల్గొన్నారు.

## విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు: డీపీఓ శంకర్ నాయక్

### అటెండెన్స్ తప్పనిసరి పాటించాలి



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా పంచాయతీ అధికారి కరంటోతు శంకర్ నాయక్ అన్నారు..మునుగోడు మండల ప్రత్యేక అధికారి కరంటోతు శంకర్ నాయక్ మునుగోడు గ్రామ పంచాయతీ ఆకస్మికంగా తనిఖీ చేశారు..ఈ సందర్భంగా పలు రిజిస్టర్లు పరిశీలించారు..విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు అన్నారు. అటెండెన్స్ తప్పనిసరి పాటించాలని సూచించారు...ఎంపిడిఓ యుగంధర్ రెడ్డి,సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్,సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి ఉన్నారు.

## ఘనంగా కొప్పుల సైదిరెడ్డి జన్మదిన వేడుకలు

**క్రైమ్ మిర్రర్, హుజూర్ నగర్ :** తెలంగాణ మలిదశ విద్యార్థి ఉద్యమ నేత, హుజూర్ నగర్ మాజీ జడ్పీటీసీ, డా. కొప్పుల సైదిరెడ్డి పుట్టినరోజు వేడుకలు బీఆర్ఎస్ నాయకులు, యూత్, నియోజకవర్గ సోషల్ మీడియా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మలిదశ ఉద్యమ నాయకులు, లీగల్ సెల్ కన్వీనర్, అడ్వకేట్ నగేష్ రాథోడ్, బీఆర్ఎస్ పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి నరసింహారావు,బీఆర్ఎస్ సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్చార్జ్ లంకెపల్లి నాగార్జున, బీఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు ములకలపల్లి రాంబాబు, ఉమ్మడి నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ బచ్చలకూరి నాగశేఖర్,హుజూర్ నగర్ బీఆర్ఎస్ సోషల్ మీడియా సభ్యులు అభిమళ్ళ నాగరాజు, మెరిగ వంశీ, సాయి, స్థానిక బిఆర్ఎస్ నాయకులు సాయి శ్రీనివాసరాజు, కస్తాల నాగేశ్వరరావు, రవీందర్ , ప్రేమ్ కుమార్,కార్యకర్తలు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి వివేక్ వెంకటస్వామి






### చెన్నూర్ లో 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక ప్రారంభం

### ప్రతి వార్డుకు రూ.15 లక్షల నిధులు ఇవ్వడానికి సిద్ధం

### పారిశుద్ధ్యం, త్రాగునీరు అభివృద్ధి పనులకు ప్రాధాన్యం

### మైనారిటీ ఫంక్షన్ హాల్ అభివృద్ధికి రూ.50 లక్షలతో శంకుస్థాపన

**చెన్నూర్, మార్చి 6(క్రైమ్ మిర్రర్) :** ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు,భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. శుక్రవారం చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో నిర్వహించిన 99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, చైర్పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్పర్సన్ నాయకపు వినయ్ కుమార్, వార్డు కౌన్సిలర్ అంబటి శంకర్లతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం మరింత చేరువ కావాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని చెప్పారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని, గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా,రాష్ట్ర స్థాయిలలో అమలు చేస్తామని తెలిపారు. మున్సిపాలిటీలు,గ్రామపంచాయతీలలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్లో ఉన్న ఫైళ్లను త్వరితగతిన క్లియర్ చేసే చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. వేసవి దృష్ట్యా త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని చెప్పారు. చెన్నూర్ నియోజకవర్గంలో ప్రజల సౌకర్యార్థం సీసీ రోడ్లు, మురుగు కాలువలు, త్రాగునీటి బోర్వెల్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డుకు రూ.15 లక్షల చొప్పున నిధులు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, వార్డుల సమస్యలపై పూర్తి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అధికారులు ప్రజలతో మర్యాదగా వ్యవహరించి, వారి సమస్యలను ఓపికగా విని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, మహిళల ఆర్థికాభివృద్ధి కోసం రుణ సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. అర్హత గల మహిళలకు వచ్చే విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ 99 రోజుల కార్యక్రమంలో పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. వేసవిలో త్రాగునీటి సమస్యలు లేకుండా నీటి సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నగరాభివృద్ధి, డీఎంఎఫ్టీ, సీఎస్ఆర్ నిధుల ద్వారా చెన్నూర్ మున్సిపాలిటీని అభివృద్ధి చేసి మోడల్ టౌన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. చెన్నూర్లో నిర్మాణంలో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక ప్రతిజ్ఞను అధికారులతో, ప్రజలతో చేయించారు. అనంతరం చెన్నూర్ పట్టణంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్లో రూ.50 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. రంజాన్ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# లో లెవెల్ రోడ్డుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

### వర్షాకాలంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** సూర్యాపేట నుండి మహబూబాబాద్ కు వెళ్లే ప్రదాన రహదారిపై మండల పరిధిలో ఉన్న లో లెవెల్ రోడ్డు ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. వానాకాలం వచ్చిదంటే పెదనెమిల గ్రామం నుంచి ఇతర గ్రామాలకు రాకపోకలు పూర్తిగా స్తంభించి పోతున్నాయి. పెదనెమిల నుండి బిక్కుమళ్ళ వెళ్లే ప్రదాన రహదారిపై గోరెంకల వాగు గుండా వచ్చే నీటి ప్రవాహం రోడ్డు పై నుండి ప్రవహించడంతో రవాణా సౌకర్యాలు పూర్తిగా స్తంభించిపోతున్నాయి. దిర్శనపెల్లి నుండి పెదనెమిల వెళ్లె రహదారిపై లో లెవెల్ రోడ్డు , పెదనెమిల నుండి కొత్త తండా కు వెళ్లే రహదారి ఎర్రనడవ వద్ద నీటి ప్రవాహం ఉధృతంగా రావటంతో రాకపోకలు నిలిచిపోతున్నాయి ఈ ప్రాంతాలలో వర్షాకాలంలో నేటి ప్రవాహంలో ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా రహదారులను మూసివేశారు. ఇంత జరిగినా అధికారులు ప్రజాప్రతినిధులు పట్టింపు లేకపోవటం విచారకరం.





వర్షాకాలంలో సమీపంలోని వాగు పొంగిపొర్లినప్పుడు రోడ్డు పూర్తిగా మునిగిపోవడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయని వారు తెలిపారు. దీంతో విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడం, రైతులు పొలాలకు వెళ్లడం, అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు చేరుకోవడం కూడా కష్టంగా మారుతోందని పెదనెమిల గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి మాజీ ఎంపీపీ కాసోజు సుమలత మధనాచారి ప్రతి సంవత్సరం వర్షాలు పడినప్పుడు ఇదే సమస్య ఎదురవుతోందని, ప్రజలు ప్రాణాలను పణంగా పెట్టి రోడ్డు దాటాల్సి వస్తోందని రోడ్డుపై పాకురు పట్టి ప్రమాదాలు జరిగిన సందర్భాలు అనేకం ఉన్నాయని మాజీ ఎంపీపీ కాసోజు సుమలత మధనాచారి తెలిపారు. ప్రస్తుతం నూతన రోడ్డు నిర్మాణం జరుగుతున్నందున లో లెవెల్ ఉన్నచోట బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని అధికారులను కోరారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.